Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 197 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 11-08-2025 పేజీలు :12 వెల :2/-

# ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి



**హైదరాబాద్ :** భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.

- హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో ద భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటించారు. బల్కంపేటలో ముంపు ప్రభావిత కాలనీలను ఆకస్మికంగా సందర్శించిన సీఎం.. వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. వరద ప్రభావంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్, మునిసిపల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు హైదరాబాద్‌లో వర్షాలపై మంత్రి పొన్నం సమీక్ష నిర్వహించారు. %హైదరాబాద్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటించారు. బల్కంపేటలో ముంపు ప్రభావిత కాలనీలను ఆకస్మికంగా సందర్శించిన సీఎం.. వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. వరద ప్రభావంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్, మునిసిపల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోసారి హైదరాబాద్‌పై కుండపోత వాన కురిసే అవకాశముండటంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను

మిగతా 2లో



## చిన్న పట్టణాలకూ ఐటీ... కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

- ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన
- చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
- స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం

**హైదరాబాద్ :** చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు. ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటతో పాటు ఆదిలాబాద్‌లోనూ ఐటీ హబ్‌లను ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. చిన్న, మధ్య

మిగతా 2లో

## బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో కలిసి


# ప్రధాని మోదీ మెట్రో రైడ్

- బెంగళూరు ఎల్లో లైన్ మెట్రో ప్రారంభోత్సవంలో ఆసక్తికర దృశ్యం
- ప్రధాని మోదీతో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఆప్యాయ సంభాషణ
- మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు
- రాజకీయ విమర్శలు పక్కనపెట్టి నవ్వుతూ కనిపించిన నేతలు
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటోలు, వీడియోలు
- టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం



**కర్ణాటక :** కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తరచూ తీవ్ర విమర్శలు చేసే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు... ఆయనతో ఎంతో ఆప్యాయంగా, నవ్వుతూ మాట్లాడటం విశేషం. బెంగళూరులో జరిగిన మెట్రో ప్రారంభోత్సవ వేడుక ఈ అరుదైన సన్నివేశానికి వేదికైంది. ఆదివారం నాడు బెంగళూరులో ఎల్లో లైన్ మెట్రో సేవల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య.. పుష్పగుచ్ఛం అందిస్తూ ఆయన చేతిని పట్టుకుని ఆప్యాయంగా పలకరించారు. ఇక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అయితే, ప్రాజెక్టు వివరాలను ప్రధానికి ఎంతో ఉత్సాహంగా వివరించారు. కార్యక్రమం పూర్తయ్యాక ముగ్గురు నేతలు కలిసి కొత్త మెట్రో రైలులో ప్రయాణించారు.

2



## ట్రంప్‌పై పరోక్ష వ్యాఖ్యలతో విరుచుకుపడిన రాజ్‌నాథ్ సింగ్

- భారత్ ఎదుగుదలను ఓర్వలేక కుట్రలు చేస్తున్నారంటూ రాజ్ నాథ్ సింగ్ ఫైర్
- భారత్ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శలు
- భారత్ ఎదగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత వస్తువులపై 25 శాతం సుంకం విధించిన నేపథ్యంలో, కొన్ని దేశాలు భారత ఆర్థిక పురోగతిని అసూయతో చూస్తూ, దాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. "కొందరు 'బాస్'లు భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న వేగాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మనమే అందరికీ బాస్ అయితే, భారత్ ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోందని వారు అనుకుంటున్నారు?" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లా, ఉమరియా గ్రామంలో బీఈఎంఎల్ (BEML) కొత్త యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "కొన్ని దేశాలు

మిగతా 2లో

## పుతిన్ మైండ్‌గేమ్.. అమెరికా గూఢచార సంస్థకు ఇరకాటం!

- అమెరికాకు షాకిచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడికి 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకం
- రష్యా తరఫున ఉక్రెయిన్ యుద్ధంలో మరణించాడని ప్రకటన
- ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్‌కు పతకాన్ని అందజేత
- ఇది పుతిన్ మైండ్‌గేమ్ అని భావిస్తున్న విశ్లేషకులు
- యువకుడికి మానసిక సమస్యలున్నాయని తెలిపిన సీఐఏ

2లో



## ఆనాడు సాయం.. నేడు ప్రయోగం.. అమెరికా శాటిలైట్‌తో ఇస్రో సరికొత్త చరిత్ర

- 6,500 కేజీల కమ్యూనికేషన్ శాటిలైట్ ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి
- రాబోయే రెండు నెలల్లోనే ప్రయోగం ఉంటుందని ఇస్రో ఛైర్మన్ వెల్లడి
- ఒకప్పుడు అమెరికా నుంచి రాకెట్ తీసుకున్న భారత్.. నేడు ఆ దేశ శాటిలైట్‌నే ప్రయోగిస్తోంది
- ఇటీవలే నిసార్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన భారత అంతరిక్ష సంస్థ
- ఇప్పటికే 34 దేశాలకు చెందిన 433 శాటిలైట్లను ప్రయోగించిన ఇస్రో

2లో



## మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని హెలిప్యాడ్‌లో దిగిన తెలంగాణ మంత్రులు

- వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు
- జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్
- ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరఫున స్వాగతం
- స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్
- తిరుగు ప్రయాణంలో మంత్రులకు కొండపల్లి బొమ్మలు బహూకరించిన జనసేన నేతలు
- భట్టితో పాటు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు



2లో

### బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో కలిసి

# ప్రధాని మోదీ మెట్రో రైడ్



ఆర్వీ రోడ్ స్టేషన్ నుంచి బొమ్మనహల్లి వరకు సాగిన 19.15 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో ప్రధాని మోదీకి ఇరువైపులా సిద్ధరామయ్య, శివకుమార్‌లు కూర్చున్నారు. ప్రయాణమంతా ముగ్గురూ ఎంతో సరదాగా ముచ్చటించుకున్నారు. డీకే శివకుమార్ మెట్రో రైలు నుంచి బయటకు చూపిస్తూ ప్రధానికి పలు విషయాలు వివరిస్తున్న దృశ్యాలు కనిపించాయి. నేతల మధ్య నవ్వులు విరిశాయి. రాజకీయ వైరాన్ని పక్కనపెట్టి వారు ఇలా కలిసిపోయి ముచ్చటించుకోవడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.

ఈ కార్యక్రమానికి ముందు ప్రధాని మోదీ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం ఎల్లో లైన్ మెట్రో సేవలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం బెంగళూరు సెంట్రల్ డిస్ట్రిక్ట్‌ను టెక్ హబ్ అయిన ఎలక్ట్రానిక్స్ సిటీతో కలుపుతుంది. ప్రధానితో పాటు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థినులు, 8 మంది చిన్నారులు, 8 మంది మెట్రో కార్మికులకు ఈ రైలులో ప్రయాణించే అవకాశం దక్కింది. ప్రయాణంలో వారితో కూడా ప్రధాని ముచ్చటించారు.

# పుతిన్ మైండ్‌గేమ్.. అమెరికా గూఢచార సంస్థకు ఇరకాటం!

**అమెరికా :** అంతర్జాతీయ రాజకీయాల్లో తనదైన శైలితో ప్రత్యర్థులకు చుక్కలు చూపే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, తాజాగా అమెరికాను ఇరుకునపెట్టేలా సంచలన ఎత్తుగడ వేశారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌నే లక్ష్యంగా చేసుకుని ఆయన ఆడిన మైండ్‌గేమ్‌తో వాషింగ్టన్ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరఫున ప్రత్యేక దూతగా క్రెమ్లిన్‌కు వచ్చిన స్టీవ్ విట్కాఫ్‌తో సమావేశమైన పుతిన్, ఓ అనూహ్య బహుమతిని ఆయన చేతికి అందించి కలకలం రేపారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ జూలియన్ గల్లినా కుమారుడైన మైఖేల్ గ్లోస్‌కు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకాన్ని బహూకరిస్తున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతూ మైఖేల్ వీరమరణం పొందాడని, ఆయన ధైర్యసాహసాలకు గుర్తుగా ఈ పతకాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఈ పతకాన్ని జూలియన్‌కు చేరవేయాలని విట్కాఫ్‌ను పుతిన్ కోరారు. ఈ చర్యతో అమెరికా గూఢచార వర్గాల్లోనే అనుమానాలు రేకెత్తించాలని, అమెరికాను ఆత్మరక్షణలోకి నెట్టాలని పుతిన్ ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. ఈ సంఘటన వెనుక పుతిన్ ఉద్దేశం అమెరికా సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడు రష్యా పక్షాన యుద్ధంలో పాల్గొన్నాడనే ప్రశ్నలను లేవనెత్తడమేనని నిపుణులు అనుమానిస్తున్నారు. మైఖేల్ గ్లోస్ గతంలో సోషల్ మీడియాలో రష్యాకు మద్దతుగా పోస్టులు పెట్టాడని, మాస్కోలో ఉన్న చిత్రాలు కూడా బయటకు వచ్చాయని సమాచారం. అతడు 2024 ఏప్రిల్‌లో తూర్పు ఐరోపాలో మరణించినట్లు వార్తలొచ్చాయి. మైఖేల్ మృతదేహం అమెరికాకు చేరిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో సీఐఏ ఓ ప్రకటన విడుదల చేసింది. మైఖేల్ మరణానికి, జాతీయ భద్రతకు ఎలాంటి సంబంధం లేదని, అతడు కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడని ఆ ప్రకటనలో పేర్కొంది.

పుతిన్ ఇచ్చిన పతకాన్ని విట్కాఫ్ స్వీకరించారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ ఘటనపై అటు రష్యా గానీ, ఇటు అమెరికా, సీఐఏ లేదా విట్కాఫ్ వర్గాలు గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. కేవలం అమెరికాను రెచ్చగొట్టేందుకే పుతిన్ ఈ చర్యకు పాల్పడ్డారని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆనాడు సాయం.. నేడు ప్రయోగం..
# అమెరికా శాటిలైట్‌తో ఇస్రో సరికొత్త చరిత్ర

ఒకప్పుడు చిన్న రాకెట్ కోసం అగ్రరాజ్యం అమెరికా వైపు చూసిన భారత్, ఇప్పుడు అదే అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహాన్ని తన సొంత గడ్డపై నుంచి నింగిలోకి పంపే స్థాయికి ఎదిగింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) త్వరలో ఈ చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఇటీవల నాసా-ఇస్రో సంయుక్త 'నైసర్' మిషన్‌ను విజయవంతం చేసిన ఉత్సాహంతో, మరో కీలక ఘట్టానికి నాంది పలుకుతోంది.

చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాబోయే రెండు నెలల్లో అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను భారత రాకెట్ ద్వారా ప్రయోగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గతాన్ని గుర్తుచేసుకుంటూ, భారత అంతరిక్ష ప్రస్థానంలోని అద్భుతమైన పురోగతిని వివరించారు. "ఆరు దశాబ్దాల క్రితం అమెరికా నుంచి మనం ఓ చిన్న రాకెట్‌ను అందుకున్నాం. కానీ ఇప్పుడు, అదే అమెరికా తయారు చేసిన భారీ ఉపగ్రహాన్ని మన రాకెట్ తో, మన భూభాగం నుంచి ప్రయోగించబోతున్నాం. ఇది ఎంతటి అద్భుతమైన ప్రగతి?" అని ఆయన వ్యాఖ్యానించారు.

1963లో ఇస్రో ప్రస్థానం ప్రారంభమైనప్పుడు, అభివృద్ధి చెందిన దేశాల కన్నా భారత్ సాంకేతికంగా వెనుకబడి ఉండేది. ఆ ఏడాది నవంబర్ 21న అమెరికా అందించిన చిన్న రాకెట్ ప్రయోగంతోనే భారత అంతరిక్ష కార్యక్రమానికి బీజం పడింది. ఆ తర్వాత 1975లో కూడా అమెరికా శాటిలైట్ డేటా సహాయంతోనే ఇస్రో దేశంలోని 2,400 గ్రామాల్లో టెలివిజన్ల ద్వారా 'మాస్ కమ్యూనికేషన్' ప్రయోగాన్ని విజయవంతం చేసింది. ఇటీవల జూలై 30న ఇస్రో, నాసా సంయుక్తంగా రూపొందించిన నైసర్ (నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. ఈ మిషన్ కచ్చితత్వంపై నాసా శాస్త్రవేత్తలు సైతం ఇస్రో పనితీరును ప్రశంసించారు. "ఈ విజయంతో మనం అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచాం" అని నారాయణన్ పేర్కొన్నారు.

ఒకప్పుడు శాటిలైట్ టెక్నాలజీ లేని స్థాయి నుంచి, గడిచిన 50 ఏళ్లలో ఇస్రో అప్రతిహత ప్రగతిని సాధించింది. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను తన సొంత రాకెట్ల ద్వారా విజయవంతంగా ప్రయోగించి, ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

# అసలు మునగాకులను ఎలా తినాలి..?
# వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు.

అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..** మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..** మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..** మునగాకుల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మునగాకుల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది.

ఈ ఆకుల్లోని మెగ్నిషియం కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గిపోతాయి. రాత్రి పూట పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. మునగాకుల్లో క్వర్సెటిన్, క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# మలబద్ధకంతో ఇబ్బందులు పడుతున్నారా..? ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

ప్రస్తుతం చాలా మంది మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నారు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోవడం, మసాలాలు, నాన్ వెజ్ అధికంగా తినడం, ఫైబర్ లేని ఆహారాలను అధికంగా తినడం, డయాబెటిస్, థైరాయిడ్ వంటి సమస్యలు ఉండడం, పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడం, మెడిసిన్లను వాడడం వంటి కారణాల వల్ల చాలా మందికి మలబద్ధకం వస్తోంది. దీని నుంచి ఎలా బయట పడాలో తెలియక చాలా మంది అవస్థ పడుతున్నారు. అయితే మలబద్ధకం సమస్యను నిర్లక్ష్యం చేస్తే అది పైల్స్‌కు దారి తీస్తుంది. కనుక ఈ సమస్య ఉన్నవారు దాన్నుంచి బయట పడే ప్రయత్నం చేయాలి. అందుకు గాను కొన్ని చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. మలబద్ధకం ఉన్నవారు మెడిసిన్లను వాడాల్సిన పనిలేకుండా కొన్ని సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే ఆ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆలివ్ ఆయిల్..** రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్‌ను సేవిస్తుండాలి. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. సుఖ విరేచనం అవుతుంది. ఆలివ్ ఆయిల్ లాగే నెయ్యి కూడా బాగానే పనిచేస్తుంది. దీన్ని ముందు రోజు రాత్రి కాస్త వేడి చేసి ఒక టీస్పూన్ మోతాదులో తాగవచ్చు. లేదా ఉదయం పరగడుపునే కూడా సేవించవచ్చు. దీంతోనూ మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రిపూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరినూనె లేదా ఆముదాన్ని కాస్త వేడి చేసి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మలబద్ధకాన్ని తగ్గించేందుకు ఈ చిట్కాలు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. అలాగే రాత్రి పూట ఆహారంలో పెరుగు లేదా మజ్జిగను తీసుకోవాలి. ఇవి ప్రో బయోటిక్ ఆహారాలు. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మలబద్ధకం నుంచి బయట పడవచ్చు.

**గోరు వెచ్చని నీరు..** ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగుతున్నా కూడా మలబద్ధకం తగ్గుతుంది. ఈ మిశ్రమం జీర్ణ వ్యవస్థను శుభ్రంగా మారుస్తుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీంతో సమస్య తగ్గిపోతుంది. అలాగే రాత్రిపూట పాలలో కొద్దిగా మిరియాల పొడిని కలిపి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. రాత్రి పూట భోజనం చేసిన అనంతరం లేదా నిద్రకు ముందు ఒక కప్పు బొప్పాయి పండు ముక్కలను తినాలి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలకు బొప్పాయి పండు ఔషధంగా పనిచేస్తుంది. మునగాకులను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా ఉపయోగం ఉంటుంది. మునగాకులను కూరగా, పప్పుగా చేసుకుని తినవచ్చు. లేదా ఈ ఆకులను ఎండబెట్టి పొడి చేసి దాన్ని రోజూ మీరు తినే ఆహారాల్లో కలిపి తీసుకోవచ్చు. దీంతోనూ జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఫైబర్ ఉండే ఆహారాలు..** ఓట్‌మీల్, బీన్స్, యాపిల్స్, క్యారెట్లు, బార్లీ, తృణ ధాన్యాలు, నట్స్, ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు, కివిలు, పాలకూర, మొలకలు, శనగలు, పప్పు దినుసులు, చియా విత్తనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజూ తగినన్ని నీళ్లను తాగకపోవడం వల్ల కూడా మలబద్ధకం ఏర్పడుతుంది. కనుక రోజుకు కనీసం 8 గ్లాసుల నీళ్లను అయినా తాగాల్సి ఉంటుంది. దీని వల్ల పేగుల్లో ఆహారం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్ధకం తగ్గిపోతుంది. అలాగే రోజూ గోరు వెచ్చని నీళ్లను తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. యాపిల్ జ్యూస్, సూప్‌లు, కొబ్బరి నీళ్లను తాగుతున్నా కూడా మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటిస్తే సులభంగా మలబద్ధకం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# చిన్న పట్టణాలకూ ఐటీ...
# కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

తరహా ఐటీ కంపెనీలకు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించడం, స్టార్టప్ వాతావరణాన్ని ప్రోత్సహించడం, టాస్క్ కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి అందించడం తమ లక్ష్యమని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం రూ. 58 కోట్లకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేసి పనులను కొనసాగిస్తోంది. ఈ టవర్ పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. సుమారు 68,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ జీ4 భవనంలో 635 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. మూడు షిఫ్టుల్లో కలిపి దాదాపు 1,900 మందికి ఉపాధి లభించనుంది.

టైర్-2 నగరాల్లోని ఐటీ టవర్లలో పూర్తిస్థాయిలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రోడ్లు, 24 గంటల విద్యుత్, ఫైబర్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీ అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని హెలిప్యాడ్‌లో దిగిన తెలంగాణ మంత్రులు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి అద్దం పట్టే ఆసక్తికర పరిణామం ఆదివారం మంగళగిరిలో చోటుచేసుకుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంగళగిరి వచ్చారు. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నేరుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారంతా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ మంత్రులు తిరుగు ప్రయాణమయ్యేందుకు తిరిగి జనసేన కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వారితో కలిశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పంపిన, తెలుగు సంస్కృతికి ప్రతీకలైన కొండపల్లి బొమ్మల జ్ఞాపికలను తెలంగాణ మంత్రులకు బహూకరించి జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

# ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి



ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లో వర్షాలపై మంత్రి పొన్నం సమీక్ష నిర్వహించారు. అమీర్‌పేట్ డివిజన్ పరిధిలోని బుద్ధనగర్‌లో డ్రైన్ సిస్టమ్‌ను పరిశీలించిన సీఎం, అధికారులకు తగు సూచనలు చేశారు. కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందని స్థానికులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే డ్రైనేజీ సిస్టమ్‌ను స్ట్రీమ్ లైన్ చేసి, వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని అధికారులకు సూచించారు. పక్కనే ఉన్న గంగూబాయి బస్తీ కుంటను కొంతమంది పూడ్చి వేసి పార్కింగ్‌కు వినియోగిస్తున్నారని సీఎంకు పిర్యాదు చేశారు స్థానికులు. గంగూబాయి కుంట ప్రాంతాన్ని సందర్శించిన సీఎం, తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద నీటిని నుంచి విముక్తి కలిగించేందుకు ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి, వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇటీవల వరద నీరు నిలిచిపోయిన మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీషిషించి స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాశ్వత పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఇదిలావుంటే, మూడురోజులుగా హైదరాబాద్‌లో వరుణుడు విశ్వరూపం చూపిస్తున్నాడు. నగర వాసులు మరోసారి కుండపోతకు సిద్ధం కావాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే మాదాపూర్, ఉప్పల్, రామంతాపూర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, మేడిపల్లి సహా పలుచోట్ల కుండపోత వర్షం కురుస్తోంది. మధ్యాహ్నం వరకు వాతావరణం కాస్త పొడిగా ఉన్నా రాత్రి వరకు వాన దంచికొడుతుందని అధికారులు చెబుతున్నారు. అకస్మాత్తుగా వర్షం ప్రారంభమయ్యే అవకాశం ఉందని, బయటకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని, వర్షం కురిసే సమయంలో భారీ హోర్డింగ్‌లు, చెట్ల కింద నిలబడొద్దని అధికారులు అలెర్ట్ చేస్తున్నారు. ట్రాఫిక్ నిలిచిపోయే ప్రాంతాలను ముందుగానే తప్పించుకోవాలని, వాహనాలు తక్కువ లోతైన రోడ్లలో మాత్రమే నడపాలని జాగ్రత్తలు చెబుతున్నారు.

## పాకిస్థాన్ గుండెల్లో గుబులు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్'.. బయటపడ్డ కీలక విషయాలు

**బెంగళూరు :** సరిహద్దు ఆవల నుంచి ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి గుణపాఠం చెప్పినట్టు భారత వాయుసేన (ఐఏఎఫ్) చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన ఆరు విమానాలను కూల్చివేసినట్టు ఆయన ధ్రువీకరించారు. ఇందులో ఐదు ఫైటర్ జెట్‌లతో పాటు అత్యంత కీలకమైన నిఘా విమానం (అవాక్స్ తరహాది) కూడా ఉందని తెలిపారు. బెంగళూరులో జరిగిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్.ఎం. కాత్రే స్మారకోపన్యాస కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతిస్పందనగా మే 7న 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించినట్టు ఆయన వివరించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్నామని, వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామని రక్షణ వర్గాలు వెల్లడించాయి. ఈ ఆపరేషన్‌లో రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 వాయు రక్షణ వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని ఎయిర్ చీఫ్ మార్షల్ తెలిపారు. "మా ఎస్-400 వ్యవస్థ అద్భుతంగా పనిచేసింది.

దాని పరిధి కారణంగా పాక్ విమానాలు మా గగనతలంలోకి చొచ్చుకురాలేకపోయాయి. సుమారు 300 కిలోమీటర్ల దూరంలోనే ఒక భారీ నిఘా విమానాన్ని కూల్చివేశాం. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించి సాధించిన అతిపెద్ద విజయం ఇదే" అని ఆయన అన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు ఎంత కచ్చితత్వంతో జరిగాయో తెలిపేందుకు, దాడులకు ముందు, ఆ తర్వాత తీసిన ఉపగ్రహ చిత్రాలను ఆయన ప్రదర్శించారు. జైషే మహమ్మద్ (జేఈఎం) ప్రధాన కార్యాలయమైన బహవల్పూర్‌పై జరిపిన దాడిలో పక్కనున్న భవనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా లక్ష్యాన్ని మాత్రమే ధ్వంసం చేశామని ఆయన స్పష్టం చేశారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ ఆపరేషన్‌లో ఐఏఎఫ్‌తో పాటు ఆర్మీ, నేవీ కూడా సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులు, డ్రోన్లు, ఇతర అధునాతన ఆయుధాలను సమర్థంగా ఉపయోగించడంతో పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

సత్యమేవ జయతే



## ధర్మపురిలో చిరుత కలకలం..!..

### భయాందోళనలో ప్రజలు



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : ధర్మపురి నుండి కమలాపూర్ రోడ్డులో గల పెట్రోల్ బంక్ సమీపంలో గల పోచంపంపు ఏరియాలో ఉన్న పంటపొలాల్లో చిరుతపులి కలకలం సృష్టించింది. రెండు, మూడు రోజుల నుండి ఈ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లుగా రైతులు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్ట్ బీట్ అధికారి జీవన్, సిబ్బంది చిరుత తిరిగినట్లు రైతులు తెలిపిన ప్రదేశాలను ఆదివారం పరిశీలించారు. అయితే పొలాల గట్లపై, ఇటుకబట్టీల వద్ద చిరుత సంచారం అనవాళ్లు, కాలివేళ్ల ముద్రలను సేకరించారు. అయితే జంగపల్లి, పులి పిల్లులు కూడా దూరం నుండి చూస్తే చిరుత పోలికలతోనే ఉంటాయని, ఏదీ ఏమైనప్పటికీ ధర్మపురి, రామయ్యపల్లి, కమలాపూర్, నాగారం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

పొలాల వద్దకు వెలితే గుంపులుగా వెళ్లాలని, పనిచేసే ప్రదేశాల్లో కూడా గుంపులుగా కూడి పనులు చేసుకోవాలన్నారు. వెంట శునకాలను తీసుకువెళ్లాలని అవి అడవి జంతువుల వాసనతో పసిగట్టి గట్టిగా అరుస్తాయన్నారు. శివారు ప్రాంతాల్లో ఏ జంతువు కనిపించినా పరుగెత్తవద్దని, వాటిని వెల్లగొట్టే ప్రయత్నం కూడా చేయవద్దని. ఇలా చేస్తే అవి మీదపడే ప్రమాదం ఉందన్నారు. వాటిని ఏమీ అనకుండా గమనిస్తూ ఉంటే అవే వెళ్లిపోతాయన్నారు. పొలాల వద్దనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటికి చేరాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి, తెల్లవారుజాము సమయంలో ఎట్టిపరిస్థితుల్లో ఒంటరిగా వెల్లవద్దన్నారు. పశువులు, గొర్లను మేతకు తీసుకుపోరాదని, ఆహార అవశేషాలు, పశువుల మృతదేహాలను శివారుల్లో వేయకూడదని, శివారు ప్రాంతాల్లో ఎలాంటి జంతువులు కనిపించినా అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.

## మద్యం మత్తులో యువకుడి వీరంగం..

### - బాటిల్ తో దాడి ఘటనలో ముగ్గురికి గాయాలు

### - నిందితుడిపై అత్యాయత్నం కేసు నమోదు

సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : మద్యం మత్తులో ఉండి ఓ యువకుడు సీసా పగలగొట్టి ముగ్గురిని పొడిచి గాయపరిచిన ఘటన నిజామాబాద్ రూరల్ పరిధిలో చోటుచేసుకుంది. నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుపన్ పల్లి ప్రాంతంలో శనివారం రాత్రి చోటు చేసుకున్న ఘటన వివరాలను ఆదివారం పోలీసులు వెల్లడించారు. గోపనపల్లి గ్రామానికి చెందిన మదన్ అనే యువకుడు రాత్రి మద్యం సేవించి గ్రామంలోని ఓ కిరాణా షాపు షట్టర్ పక్కన నిద్రించాడు.అదే సమయంలో అదే గ్రామానికి చెందిన శైలేందర్, అనిల్ ఇద్దరు యువకులు అక్కడికి రావడంతో మద్యం మత్తులో పడుకుని ఉన్న మదన్ కు వారి కాలు తగిలింది. దీంతో అగ్రహంతో ఊగిపోయిన మదన్ అక్కడ ఉన్న కల్లు సీసా పగలగొట్టి ఆ ఇద్దరిని వెంబడించి ఆ సీసాతో దాడి చేసి వారిని గాయపరిచాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన అనిల్ సహోదరి అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఆమెపై సైతం దాడి చేశాడు. ఈ దాడిలో ముగ్గురు గాయాల పాలవడంతో గ్రామస్తులు వారిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై దీపిక నిజామాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎహెచ్‌వో మహమ్మద్ ఆరిఫ్ మదన్‌పై అత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే దాడి ఘటన అనంతరం నిందితుడు గ్రామంలో లేడని పరార్ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పరార్ లో ఉన్న నిందితుడు కోసం గాలింపు చర్యలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## బ్లాక్ డేను జయప్రదం చేయాలి

### - కార్మిక సంఘాల నాయకులు




సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతాంగ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 13న ప్రతి మండల కేంద్రంలో పాటు జిల్లా కేంద్రంలో బ్లాక్ డే నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకుల పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఆదివారంకొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తి ఐఎఫ్ టీ యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు, కార్మిక సంఘం తరఫున ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్,టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై గోపాలరావు మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తామని, రష్యాతో వ్యాపార ఒప్పందానికి శిక్షాత్మక పన్నులు వేస్తామని చేసిన హెచ్చరికలను వారు తీవ్రంగా ఖండించారు.

అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఒక పక్క సలాం కొడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ మరో పక్క భారత దేశంలో అమిత్ షా ఆదాని కార్పొరేట్ శక్తుల కోసం నూతన చట్టాలను తీసుకువచ్చి కార్మిక వ్యవసాయ రంగాలను ప్రైవేటుపరం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ట్రంపు సుంకాలను, కార్పొరేట్ దోపిడిని, నూతన ఎంఎస్పీ చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అందులో భాగంగానే ఈ నెల 13న నిర్వహించనున్న బ్లాక్ డే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, కార్మిక సంఘ నాయకులు ఐఎఫ్టియు గౌని నాగేశ్వరరావు, మారుతి రావు, అలీముద్దీన్, వెంకన్న, వెంకటేశు, ఐఎన్ టియుసి నాయకులు వజీర్ తదితరులు పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేయాల్సిందే. సిపిఎం.. జిల్లా కార్యదర్శి ఆర్ మహి పాల్...

### ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు మహేష్

సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర ఆర్ ఐ టి ఐ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటి గదులలో కరెంటు లేక విద్యార్థులు చదువులు ఎలా కొనసాగిస్తారని సంవత్సరం నుండి కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఐటిఐ కు కరెంటు సరఫరా చేయాలని ప్రతి క్లాస్ రూమ్ లో విద్యుత్ కలెక్షన్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. విద్యార్థులకు కనీసం బాత్రూం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక సుదూర ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగిస్తుంటే ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని దీంతో క్లాసులు మిస్ అవ్వడంతో విద్యాబోధన అర్థం కావడం లేదని అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ రీ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్, మండల నాయకులు సిద్దు, అఖిల్, రాజు, ప్రసాద్, శశాంత్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.




## అలసత్వం వీడి మెరుగైన సేవలందించాలి..

### - టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల

### ఫోరం చైర్మన్ ఎన్వీ వేణుగోపాల చారి



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : విద్యుత్ సిబ్బంది అలసత్వాన్ని వీడి వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల చైర్మన్ ఎన్వీ వేణుగోపాల చారి సూచించారు. మండలంలోని ఎలుబాక సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులు వారి సమస్యలు అధికారులకు తెలియజేశారు. ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ-శ్రీనివాస్ గ్రామంలో ప్రతీ చిన్నవానకు, గాలికి కరెంట్ పోతుందని, చల్లూరు టౌన్ లైన్‌కు కలిపి విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించాలని కోరారు.

బొంతుపల్లికి మంజూరైన సబ్ స్టేషను వెంటనే ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు. అనంతరం చైర్పర్సన్ వేణుగోపాలచారి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు సమస్య ఉన్నదని తెలిపిన వెంటనే వెళ్లి పరిష్కరించాలని, లేకుంటే ప్రాణ, ఆస్తి నష్టాలు వాటిల్లే ప్రమాదముందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా.. సమాచారం అందిన వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్లి పరిష్కరించడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మెంబర్ దేవేందర్, టెక్నికల్ మెంబర్, రమేష్, మెంబర్ ఇండిపెండెంట్ రామారావు, డీఈ లక్ష్మారెడ్డి, ఎస్ఏఓ రాజేంద్రప్రసాద్, ఏఈలు శ్రీనివాస్, సరేశ్వరాచారి, జూనియర్ లైన్మెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఆధార్ కిరికిరి!

### - మహిళలకు తరచూ ఇబ్బందులు..

### - ఆంధ్రప్రదేశ్ ఉండడంతో దించివేతలు%ా

### - ఆధార్ అప్‌డేట్ కాకపోవడంతో సమస్యలు%ా

### - ఓటర్ ఐడీతోనూ ఉచిత ప్రయాణానికి అవకాశం%ా

### - నిజామాబాద్ రీజియన్‌లోనే వెలుగులోకి లోపాలు

### - పాత ఆధార్ కార్డులుంటే బస్సు నుంచి దించేస్తోన్న వైనం



%సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో ఆర్టీసీ ఉచిత ప్రయాణం మహిళామణులకు తలనొప్పిగా మారింది. ప్రభుత్వం భారీ ఎత్తున ప్రచారం చేసుకుంటోన్న ఈ పథకంలో నిత్యం ఆడవారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఓ వైపు బస్సులు సమయానికి రాక, సరిపడా బస్సులు లేక చతికిల బడుతున్నారు. చిన్నా, పెద్దా అంతా బస్టాండ్‌లో నిరీక్షణకు సమయం వెచ్చించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

ఇదిలా ఉండగా దినదినం నరకప్రాయంగా మారిన ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి ఆధార్ కిరికిరి మరింత ఇరకాటానికి గురి చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది మహిళలకు పాత కార్డులే ఉన్నాయి. కొత్తగా చాలా మంది వివరాలు అప్ డేట్ చేసుకోవడం, వేలి ముద్రలు కొత్తవి ఇచ్చినప్పటికీ ఆధార్ కార్డులో చిరునామాలో మాత్రం మార్పులు జరగడం లేదు.

అప్‌డేట్‌లో కేవలం భౌతికపరమైన మార్పులు, చేర్పులు మాత్రమే స్వీకరిస్తుండగా చిరునామాలో ఉమ్మడి రాష్ట్రం పేరు స్థానంలో తెలంగాణ రాష్ట్రం అనేది పెట్టడం లేదు. దీంతో కొత్త కార్డు చేత పట్టుకుని బస్సు ఎక్కితే వారికి కష్టాలు మొదలవుతున్నాయి. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఎక్కువగా నిజామాబాద్ రీజియన్‌లోనే జరుగుతున్నాయి. తరచూ బస్సులో నుంచి మహిళలను దించేస్తుండటంతో మహిళలంతా తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై మండిపడుతున్నారు.

- భైంసా బస్సులో రభసా%ా

%నిజామాబాద్ డిపో 1కు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులో నుంచి మార్గమధ్యలో ఐదారుగురు మహిళలను కండక్టర్ దించేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నిర్ధాక్షిణ్యంగా వారిని రోడ్డున పడేసి ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బంది వాగ్వాదం పెట్టుకుంటున్న వీడియో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. ఈ వ్యవహారంపై ఆర్టీసీ యాజమాన్యం స్పందించలేదు. కనీసం వివరణ కూడా ఇచ్చే ప్రయత్నం చేయలేదు.

కాకపోతే సదరు బాధిత మహిళలు వెల్లడించిన వివరాల ప్రకారం వారి ఆధార్ కార్డులు ఒరిజినల్. అయితే అందులో చిరునామాలో రాష్ట్రం పేరు ఉన్న చోట ఆంధ్రప్రదేశ్ అని ఉండటమే కారణం. బాధితులు అంతా నిజామాబాద్ జిల్లా వాసులే. ఆధార్ కార్డులో గ్రామం, మండలం, జిల్లా పేరు అన్నీ తెలంగాణ రాష్ట్రంలోనివే ఉన్నాయి. కాకపోతే ఆధార్ కార్డులో ఉమ్మడి రాష్ట్రంలో తొలుత ఆధార్ కార్డు స్వీకరించినప్పుడు నమోదైన వివరాలే తిరిగి ప్రింట్ అయ్యాయి.

దీంతో అమాయక ప్రజలంతా ఆర్టీసీ సిబ్బంది చేత చివాట్లకు గురవుతున్నారు. ఆధార్ కార్డు చెల్లుబాటు కాదంటూ కండక్టర్లు దించేస్తున్న ఘటనలతో ప్రభుత్వంపై మహిళలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చెబుతున్న మాటలకు నిజామాబాద్ రీజియన్‌లో అధికారుల తీరుకు పొంతన ఉండటం లేదు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారిని గౌరవంగా సంభోధించాలంటూ పదే పదే చెబుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడు కరువయ్యారు.

- స్పందించని ఆర్టీసీ అధికారులు..

భైంసా బస్సులో వెలుగు చూసిన అమానవీయ వ్యవహారంపై బాధిత మహిళల ద్వారా కొంత మంది వివరాలు తెలుసుకుని ఉన్నతాధికారులకు ఫోన్లు చేసేందుకు సిద్ధం అయ్యారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్, ఆర్టీసీ డిపో 1 మేనేజర్‌కు ఫోన్లు చేయగా వారు స్పందించకపోవడంతో వీడియో తీసి సోషల్ మీడియాలో వదిలారు. ఫోన్ ఎత్తి సమాధానం ఇచ్చి ఉంటే ఆర్టీసీ పరువు కాసింత నిలబడేది. అధికారుల తీరు వల్ల ఆర్టీసీ పరువు సోషల్ మీడియాలో బజారున పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆధార్ కార్డుతో ఇక్కట్లు ఎదురవుతుండటంపై ఆర్టీసీ యాజమాన్యం గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ఆధార్ కార్డుతో పాటుగా ఓటర్ ఐడీని సైతం కండక్టర్లు, డ్రైవర్లు అనుమతిస్తారని ఎండీ సజ్జనార్ గతంలోనే బహిరంగంగానే ప్రకటన చేశారు. ఎండీ మాటలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడం లేదు. అవగాహన లేమి మూలంగా ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నారు. ఆధార్ కార్డు బదులుగా ఓటర్ ఐడీ చూపితే ఉచిత ప్రయాణానికి అవకాశం ఉంటుందనే విషయంపై ప్రచారం చేయడం లేదు. దీంతో మహిళలంతా తలలు పట్టుకోవాల్సి వస్తోంది. ఆధార్ చిక్కులకు మరోసారి చిరునామా అప్‌డేట్ చేసుకోవడమే ఉత్తమమని అధికారులు చెబుతున్నారు.

- ఐదు కార్డులతో ఉచిత ప్రయాణం%ా

%మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణానికి ఆధార్ కార్డుతో పాటుగా ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వం నుంచి జారీ చేయబడిన రెసిడెన్షియల్ అడ్రస్‌తో కూడిన గుర్తింపు కార్డులు చెల్లుబాటు అవుతాయి. డైరెక్టర్ ఆఫ్ డిసబుల్ అండ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ నుంచి జారీ చేసిన గుర్తింపు కార్డు సైతం ఆమోద యోగ్యమే. మా సిబ్బందికి వీటిపైనా అవగాహన కల్పిస్తాము. ప్రయాణికులు సైతం ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరుతున్నాము. మధుసూదన్, డిప్యూటీ రీజినల్ మేనేజర్, ఆర్టీసీ

## కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ82 ప్రధాన కాలువకు గండి.. నీటమునిగిన పొలాలు

సత్యమేవ జయతే - నాగరకర్నూల్ నాగరకర్నూల్ : నాగరకర్నూల్ జిల్లాలోని వెల్దండ సమీపంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ82 ప్రధాన కాలువకు గండి పడింది. వరత ప్రవాహం పెరగడంతో కాలువ తెగిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో పొలాలు నీటమునిగాయి. కాగా, గత నెల 27న ఈ కాలువను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పరిశీలించారు.

గత నెల 8న కల్వకుర్తి ఎత్తిపోతల పథక మోటార్లను గుట్టుచప్పుడు కాకుండా కాంగ్రెస్ సర్కార్ ప్రారంభించిన విషయం తెలిసిందే. కృష్ణానదికి వరద పోటెత్తిన నేపథ్యంలో కల్వకుర్తి పంప్‌హౌస్ మోటర్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోసి రైతుల పొలాలకు మళ్లించకుంటే కేసీఆర్ నాయకత్వంలో లక్షలాది మంది అన్నదాతలతో కలిసి మేమే మోటర్లను ఆన్‌చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరిండంతో మొద్దు నిద్ర వీడిన ప్రభుత్వం హడావిడిగా నీటిని విడుదల చేసింది. అయితే సరిగ్గా నెల రోజుల్లోనే డీ82 ప్రధాన కాలువ తెలగిపోవడం గమనార్హం.



సత్యమేవ జయతే



## ఏకశిల పార్కులో నీట్ అభ్యర్థుల పేరెంట్స్ నిరసన



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : మెడికల్ సీట్ల అడ్మిషన్లలో స్థానికత కోసం తీసుకువచ్చిన 33 జీవోని అమలు చేయకపోవడంతో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నదని నీట్ అభ్యర్థుల తల్లిదండ్రులు నిరసనకు దిగారు. శుక్రవారం హనుమకొండలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతివనం(ఏకశిల పార్కు)లో నీట్ అభ్యర్థుల తల్లిదండ్రులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లోజు సత్యనారాయణాచారి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో చదవకపోయినా చదివినట్లు తప్పుడు స్టడీ సర్టిఫికేట్లు పెట్టి తెలంగాణలో మెడికల్ అడ్మిషన్స్ తీసుకుంటున్నారని, 33 జీవోను ప్రభుత్వం తీసుకువచ్చిందని దీన్ని అమలు చేయకపోవడంతో అన్యాయం జరిగిందన్నారు.

కోర్టుకు వచ్చిన అందరినీ నీట్-యూజీ-2024 కౌన్సెలింగ్‌కి అనుమతిస్తామని మిగిలినవారికి జీవో 33ని వర్తింపజేస్తామని చెప్పి అడ్మిషన్స్ ప్రక్రియను కొనసాగించారని తెలిపారు. 135 మంది కోర్టుకు వెళ్లగా 86 మందికి లోకల్‌గా పరిగణించారని, ఇందులో 56 మంది తెలంగాణకు సంబంధంలేనివారు ఉన్నారు. తెలంగాణ విద్యార్థులు ఒక్క సీటు కూడా వదులుకోవద్దని, విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో చదివినవారికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరిగింది.

అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 33 జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ అభ్యర్థుల తల్లిదండ్రులు బి.అంజయ్య, ఆర్.మధు, మహేష్, భరత్, ఆర్.నరేందర్‌రెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి జి.అనిల్‌కుమార్, జి.ప్రసాద్‌చారి, వీటీవీ రామారావు, ఎన్.విష్ణు, టి.ఉమేష్‌కుమార్, ఎస్.భాస్కర్‌రావు, ఈ.కృష్ణకుమార్, టి.రాంప్రసాద్, జీఎస్ హనుమంతరావు, ఈ.ఓంప్రకాశ్, బి.హరీందర్, డి.సంధ్య పాల్గొన్నారు.

## రికార్డుల్లో ఒకరు.. కబ్జాల్లో మరొకరు..!

**- పరిష్కారం కోసం తలలు పట్టుకుంటున్న అధికారులు**

**- గడువు సమీపిస్తున్నా తేలని లెక్కలు**

**- పక్కాగా నిర్ధారిస్తేనే తేలనున్న పంచాయితీ**

**- భూ భారతి సమస్యలన్నీ ఆగస్టు 15లోపు పూర్తిచేయాలని ఆదేశాలు**



సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : జిల్లాలో భూ సమస్యల పరిష్కారం అధికారులకు కత్తిమీద సాములా మారింది. జిల్లావ్యాప్తంగా భూ సంబంధిత సమస్యలు పెద్దఎత్తున ఉన్నాయి. ఈ సమస్యలన్నింటికీ భూ భారతి ద్వారా పరిష్కారం చూపుతామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం గ్రామాలవారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను కూడా తీసుకున్నారు. ఈ దరఖాస్తులన్నింటినీ ఈ నెల 15లోగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఇప్పటికే ఆదేశించారు.గడువు సమీపిస్తున్నప్పటికీ భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అధికార యంత్రాంగం తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములను భూములు లేని పేదలకు గతంలో ప్రభుత్వాలు అందజేశాయి. జిల్లావ్యాప్తంగా 90,915 ఎకరాలుండగా.. ఇందులో సుమారు 52,350 మంది రైతులకు 75 వేల పైచిలుకు ఎకరాలను అసైన్డ్ చేసింది.ఈ భూములకు సంబంధించి పట్టాలతో పాటు గతంలో రెవెన్యూ అధికారులు మరికొంతమందికి పట్టా సర్టిఫికెట్లను కూడా ఇచ్చారు. దీంతో భూమి తక్కువగా ఉండి, పాస్‌బుక్కులు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో రైతులు రికార్డులున్నా పొజిషన్‌లో లేకుండా కొంతమంది ఉండగా.. కబ్జాలో ఉన్నా రికార్డుల్లో లేకుండా మరికొంతమంది ఉన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకాలంటే కబ్జా చేస్తున్న రైతుల వివరాలను సర్వే ద్వారా సేకరించాల్సి ఉన్నది. కాని, సర్వేయర్లు అందుబాటులో లేకపోవడం వలన ఈ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయి.

గత భూ భారతి సదస్సుల ద్వారా జిల్లావ్యాప్తంగా మొత్తం 21వేలకు పైగా దరఖాస్తులు అందాయి. ఇందులో సుమారు 9వేల దరఖాస్తుల వరకు మిస్సింగ్ సర్వే నంబర్ల కోసమే వచ్చాయి. ఈ మిస్సింగ్ సర్వే నంబర్ల సమస్యలన్నీ కబ్జాలో ఒకరు ఉండగా.. రికార్డుల్లో మరొకరు ఉన్న సమస్యలే అధికంగా ఉన్నాయి. ఉదాహరణకు ఇబ్రహీంపట్నం ఖల్సాలోని సర్వే నం.1146లో భూమి కంటే పాస్‌బుక్కులే అధికంగా ఉన్నాయి. ఇందులో అధికంగా పాస్‌బుక్కులు ఉండటం వలన ఎవరికి కబ్జా ఉంది.. ఎవరికి కబ్జా లేదో సర్వే చేయాల్సి ఉంటుంది.

సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ కబ్జాలో లేకుండా ఎంతోమంది రైతులున్నారు. తమ సర్టిఫికెట్లకు సంబంధించిన భూమిని సర్వే చేసి చూపించాలని దరఖాస్తు చేసుకున్నారు. అలాగే, సర్వే నంబర్ 58 ప్రభుత్వ భూమిలో కూడా ఇదే సమస్య ఉన్నది. ప్రతి మండలంలోనూ ఇలాంటి సమస్యలే అత్యధికంగా ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి ఫీల్డ్‌పై సర్వే చేసి అర్హులెవరో.. అనర్హులెవరో తేల్చాల్సి ఉన్నది. సర్వేలు లేకపోవడం వలన ఈ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదు.

- పొజిషన్‌కు భిన్నంగా సర్వే నంబర్లు

రంగారెడ్డిజిల్లాలో పట్టా భూములతోపాటు అసైన్డ్, సీలింగ్, ఇనామ్, లావణితో పాటు శిఖం పట్టా భూములున్నాయి. అనేక సర్వే నంబర్లలోని భూములు రెవెన్యూ నక్షాకు భిన్నంగా ఉన్నాయి. భూ విస్తీర్ణానికి మించి విస్తరణలో పేర్లు నమోదవడంతోపాటు పట్టాదారు పాసుపుస్తకాలు జారీచేశారు. నిజమైన లబ్ధిదారులతోపాటు అడ్డదారిలో భూములు కొల్లగొట్టినవారు సైతం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అసలు ఎవరో.. నకిలీ ఎవరో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

# గడువులోగా కష్టమే..

**- నత్తనడకన 'భూ భారతి' దరఖాస్తుల పరిశీలన**


**- భూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 15వ తేదీగా సర్కార్ తుది గడువు**

**- రైతులకు నోటీసుల జనరేట్ ప్రక్రియనే ఇంకా పూర్తికాని వైనం**

**- భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 61,145 అప్లికేషన్లు**

**- సాదాబైనామాలపై స్పష్టతనివ్వని కాంగ్రెస్ ప్రభుత్వం**

**- అయోమయంలో అన్నదాతలు**



సత్యమేవ జయతే - భద్రాద్రి

భద్రాద్రి : ఆరంభ శూరత్వమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పనిని కూడా సంపూర్ణంగా పూర్తిచేసిన దాఖలాలు కనిపించడం లేదు. 'ధరణి' పోర్టల్ స్థానంలో 'భూ భారతి' తీసుకొచ్చి రైతుల భూ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరిస్తామని దరఖాస్తులు స్వీకరించింది. ఆగస్టు 15వ తేదీలోగా ఒక్క సమస్య కూడా పెండింగ్ లేకుండా చేస్తామని గ్రామ రెవెన్యూ సభల్లో ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకొచ్చారు. తీరా చూస్తే గడువు ఇంకా వారం రోజులు మాత్రమే మిగిలి ఉంది.

కానీ, ఇప్పటివరకు రైతులకు నోటీసులు జారీచేసే ప్రక్రియనే ఇంకా పూర్తికాలేదు. దీంతో తమ భూ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందోనని రైతులు అయోమయంలో పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడమే కానీ చేయడం కష్టమేనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉంటే.. సాదాబైనామాలపై ఇంకా స్పష్టతనివ్వకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇందిరమ్మ పాలనలో భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

%-% అశ్వారావుపేట,

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల్లో భూ సమస్యల పరిష్కారం ఒకటి. బీఆర్ఎస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన 'ధరణి'లో లోపాలు ఉన్నాయంటూ నిరాధార ఆరోపణలు చేసిన కాంగ్రెస్ సర్కార్ కొత్తగా భూ భారతి పోర్టల్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. అధికారంలోకి వచ్చిన సుమారు ఏడాదిన్నర కాలంపాటు 'ధరణి' పోర్టల్ ద్వారానే సేవలు అందించిన రేవంత్‌రెడ్డి సర్కార్ 'భూ భారతి'ని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతున్నది. ఫలితంగా భూ సమస్యలు పరిష్కారంకాక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

గ్రామ రెవెన్యూ ఆఫీసర్ల నియామకాన్ని తక్షణమే చేపట్టి పరిష్కార చర్యలు తీసుకుంటామని ఆర్భాటంగా వెల్లడించినా ఆ ఊసే కనిపించడం లేదు. భూ సమస్యలను పరిష్కరించకుండా మరికొంతకాలం నెట్టుకురావొచ్చనే ఉద్దేశంతో రెవెన్యూ గ్రామసభలు పెట్టి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వీటిని ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరిస్తామని ప్రకటించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా 23 మండలాల్లోని 379 రెవెన్యూ గ్రామాల నుంచి 61,145 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు.

అయితే ప్రభుత్వం ప్రకటించిన గడువు మరో వారం రోజుల్లో ముగియనుంది. ఇప్పటివరకు ఒక్క సమస్యకు కూడా పరిష్కారం లభించలేదు. ఇంకా రైతులకు నోటీసులు జారీ చేసే పనిలోనే రెవెన్యూ యంత్రాంగం తలమునకలై ఉంది. ఈ నెల 7వ తేదీ నాటికి 48,421 మంది రైతులకు నోటీసులు అప్‌లోడ్ చేశారు. కానీ, ఏ ఒక్క రైతుకీ నోటీసులు ఇంకా జారీ చేయలేదు. 12,724 దరఖాస్తులకు నోటీసులు జనరేట్ చేయాల్సి ఉంది. జూన్ 19వ తేదీతో రెవెన్యూ గ్రామసభలు పూర్తయ్యాయి. తర్వాత రెండోరోజు నుంచే దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారు. రోజుకు ఆపరేటర్ 100 నుంచి 200 దరఖాస్తులకు మాత్రమే నోటీసులు జనరేట్ చేస్తున్నాడు. ఈ లెక్కన మిగిలిన సుమారు 13 వేల దరఖాస్తులకు నోటీసులు జనరేట్ చేయాలంటే కనీసం 6 రోజులు పడుతుంది. ఈలోగా ప్రభుత్వం ప్రకటించిన గడువు వచ్చేస్తుంది. ఇంకెప్పుడు నోటీసులు జారీ చేస్తారు%ొ%? భూ సమస్యలను పరిష్కరిస్తారు%ొ%? అన్న ప్రశ్నలకు సమాధానం దొరక్క రైతులు మదనపడుతున్నారు.

- వెంటాడుతున్న సిబ్బంది కొరత

భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత వెంటాడుతున్నది. ప్రతి మండలంలోనూ రెవెన్యూ సిబ్బంది తక్కువగా ఉన్నారు. దరఖాస్తులను జనరేట్ చేసేందుకు ఇంత సమయం పడుతుంటే ఇక సమస్యల పరిష్కారానికి ఇంకెన్ని నెలలు పడుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ రెవెన్యూ ఆఫీసర్లను నియమిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి ప్రకటించినా ఇప్పటివరకు కొలిక్కి రాలేదు. నియామక ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎప్పుడు తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందోనని రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

- సాదాబైనామాపై స్పష్టత కరువు

సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. తెల్లకాగితంపై చేసుకున్న ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించాలని రైతుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశ పడుతున్న రైతులకు సర్కార్ తీరుతో నిరాశే ఎదురవుతున్నది. సాదాబైనామా దరఖాస్తులను ప్రస్తు తం రెవెన్యూ అధికారులు పరిశీలించడం లేదు. ప్రభు త్వం నుంచి సరైన ఆదేశాలు రాకపోవడంతో అ ధికారులు వాటిని ప్రస్తుతానికి పక్కన పెట్టారు.

- నోటీసులు జనరేట్ చేస్తున్నాం..

రెవెన్యూ గ్రామసభలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు నోటీసులు జనరేట్ చేస్తున్నాం. నోటీసులు సిద్ధం చేసిన తర్వాత రైతులకు పంపిణీ చేసి వారి నుంచి సమాధానం తీసుకుని ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా భూ సమస్యలకు పరిష్కార చర్యలు తీసుకుంటాం.

%-%

రామకృష్ణ, ఇన్‌చార్జి తహసీల్దార్, అశ్వారావుపేట

- గ్రామసభలో దరఖాస్తు చేసుకున్నా..

నా భూమికి కొత్త పాస్ పుస్తకం మంజూరు కాలేదు. రెవెన్యూ గ్రామసభలో దరఖాస్తు చేసుకున్నాను. ఆగస్టు 15వ తేదీలోగా అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అధికారులు గ్రామసభలో చెప్పారు. కానీ, ఇంతవరకు ఏమి జరిగిందో కూడా సమాచారం లేదు. మరో 6 రోజుల్లో ప్రభుత్వం ప్రకటించిన గడువు ముగుస్తుంది.

%-% పోలారావు,

గిరిజన రైతు, అశ్వారావుపే

# చరిత్రకు సాక్ష్యం.. చెక్కుచెదరని జ్ఞాపకం

**- సుబేదార్ బంగ్లాకు నేటితో 140 ఏళ్లు**

**- స్వాతంత్ర్యానికి పూర్వం సుబేదార్లు**

**- అనంతరం కలెక్టర్ల నివాసం**

**- ప్రస్తుతం హెరిటేజ్ భవనంగా మార్పు**

**- రూ.2కోట్లతో పాత తరహాలో డంగు సున్నంతో మరమ్మతులు**





సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : కాకతీయుల రాజధాని ఓరుగల్లులో 1886లో నిజాం అసఫ్ జాహీల హయాంలో కట్టిన సుబేదారి బంగ్లాకు నేటితో 140 ఏళ్లు నిండనున్నది. నిజాం కాలం నుంచి పరిపాలన కేంద్రంగా ఉన్న ఈ బంగ్లా నేటికీ చెక్కు చెదరలేదు. స్వాతంత్ర్యానికి పూర్వం సుబేదార్లు.. ఇటీవల కాలం వరకు కలెక్టర్ల నివాసంగా ఉన్న ఈ భవనం.. ఇప్పుడు గత జ్ఞాపకాలను తెలియజేస్తున్నది. ప్రస్తుతం దీనిని హెరిటేజ్ భవనంగా మార్చి వారసత్వ సంపదను భావితరాలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించి ఈ బాధ్యతను కుడాకు అప్పగించింది. ఈమేరకు అకడకడగా చిన్నపాటి మరమ్మతులు చేసేందుకు రూ.2కోట్లు మంజూరు చేయగా ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

- ప్రస్తుతం హెరిటేజ్ భవనంగా మార్పుప్రస్తుతం సుబేదార్ బంగ్లాను హెరిటేజ్ భవనంగా మార్చారు. కోటను తలపించే ప్రవేశద్వా రం, దానిపై పెద్ద గడియారం ఏర్పాటుచేశారు. నిజాం హయాంలోనే అతి పెద్దదైన ఈ బంగ్లా లో సుమారు 22 గదులు ఉన్నాయి. 20 అడుగుల ఎత్తున సీలింగ్ ఉంటుంది. మొదటి అంతస్తులో ఒక విశాలమైన టెర్రస్ ఉంది.కలపతో చేసిన మెట్లు ఇప్పటికీ చెకు చెదరకపోవడం విశేషం. బంగ్లా చుట్టూ పూల మొకలు, పండ్ల చెట్లుతో పాటు రకరకాల జాతులకు చెందిన వృక్షాలు కనువిందు చేస్తాయి. ఇన్నాళ్లు.. అధికారుల చిరునామాగా ఉన్న సుబేదార్ బంగ్లాకు హెరిటేజ్ భవనంగా మార్చి మరమ్మతులు చేశా రు. రంగులు వేయడం, గ్రీనరీ పెంచడం, టా యిలెట్ల నిర్మా ణం చేపట్టా రు. ఎంతో చ రిత్ర ఉన్న ఈ బంగ్లా ఇప్పు డు ప్రజల చెంతకు చేరిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఖులీ కుతుబ్షాహీల పాలన తర్వాత దకన్ ప్రాంతాన్ని అసఫ్ జాహీలు చేజికించుకొని సుమారు ఒకటిన్నర శతాబ్దానికి పైగా పాలన సాగించారు. అసఫ్ జాహీలు పాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని సుబాలుగా విభజించారు. ఒకో సుబాకు తరఫార్ లేదంటే సుబేదార్ స్థాయి అధికారి ఉండేవారు. తానీషా కాలంలో గోలొండ రాజ్యం ఆరు సుబాలుగా ఉండేది. అందులో వరంగల్ ఒకటి. ఈ సుబాలో ఎలగందుల(కరీంనగర్), స్తంభగిరి(ఖమ్మం), దేవరకొండ (నల్గొండ), వరంగల్ సరార్లు ఉండగా, వీటన్నింటికీ ఓరుగల్లు కేంద్రంగా ఉండేది. 1875లో వరంగల్‌లో భూసర్వే శాఖను స్థాపించారు. ఈ క్రమంలోనే 1886 ఆగస్టు 10న అప్పటి బ్రిటీష్ అధికారి జార్జ్ పాల్మర్ భార్య బంగ్లా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత దీనిని సుబేదార్ నివాసంగా ఉపయోగించారు. అలా ఆ ప్రాంతానికి సుబేదారి అని పేరొచ్చింది.నిజాం కాలం నుంచి ఇప్పటివరకు నిజాం పరిపాలన కేంద్రంగా ఉన్న సుబేదార్ బంగ్లా కొన్నేండ్లుగా జిల్లా కలెక్టర్ అధికారిక నివాసంగా ఉంది. వరంగల్ సుబేదార్ అధికారిక నివాసం, కార్యాలయంగా ఉపయోగించేందుకు 1886 ఆగస్టు 10న ఈ భవనం అందుబాటులోకి వచ్చింది. 13 ఎకరాల విస్తీర్ణంలో విశాలమైన ప్రాంగణంలో అత్యంత పటిష్టంగా దీనిని నిర్మించారు. సుబేదార్ ఆవాసంగా ఉన్న ఈ బంగ్లాను 1950 నుంచి జిల్లా కలెక్టర్ అధికారిక నివాసంగా ఉపయోగిస్తున్నారు.

ఆ తర్వాత వరంగల్ అర్బన్ జిల్లా, హనుమకొండ జిల్లా కలెక్టర్ అధికారిక నివాసంగా వినియోగంలో ఉంది. ఇప్పటివరకు దాదాపు 43 మంది కలెక్టర్లు, మరికొందరు ఇన్‌చార్జి కలెక్టర్లు సుబేదార్ బంగ్లాలో నివాసం ఉన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి జిల్లాకేంద్రంలోనూ సమీకృత కలెక్టరేట్లు, వాటి పకనే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు అధికారిక నివాసాలు నిర్మించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ఈ ఏడాది జనవరిలో అధికారిక నివాసానికి మారడంతో సుబేదార్ బంగ్లా ఖాళీ అయింది.ఈ చారిత్రక భవన నిర్మాణం, శైలి దెబ్బతినకుండా మరమ్మతులు చేసి సందర్శకులకు అందుబాటులోకి తెచ్చేందుకు కుడాకు బాధ్యత అప్పగించారు. కుడా ఆధ్వర్యంలో సుమారు రూ.2కోట్ల వ్యయంతో పాత తరహాలో డంగు సున్నంతో రిపేర్లు చేసి రంగులు వేశారు. ఐదువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న బంగ్లాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తెల్లరంగు వేసి, లైటింగ్ ఏర్పాటుచేశారు. రకరకాల మొకలు నాటి పచ్చదనానికి చిరునామాగా మార్చారు. చరిత్రకు సాక్ష్యంగా, అప్పటి నిపుణుల నిర్మాణ శైలికి గుర్తుగా సుబేదార్ బంగ్లా నిలిచింది.

## కాంగ్రెస్ నాయకులు తిరగడమేనా..

## ప్రజలను పట్టించుకునేది ఏమైనా ఉందా..?





సత్యమేవ జయతే - నర్సాపూర్ నర్సాపూర్ : కాంగ్రెస్ నాయకులు నమస్తే నర్సాపూర్ అంటూ తిరగడమేనా..? ప్రజలను ఏమైనా పట్టించుకునేది ఉందా..? అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి ఎద్దేవా చేశారు.. ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని 6, 7, 8,9 వార్డులలో వరద బాధితులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నమస్తే నర్సాపూర్ అంటూ మున్సిపాలిటీలో చక్కర్లు కొట్టిన కాంగ్రెస్ నాయకులు వరద బాధితులను మర్చిపోయారని ఎద్దేవా చేశారు. అకాల వర్షంతో ఇంట్లోకి నీరు చేరి నిత్యవసర సరుకులు తడిసిపోయి ప్రజలు రోడ్డున పడ్డారని గుర్తు చేశారు. ఇందుకుగాను బాధితుల వద్దకు వెళ్లి వారికి ఆర్థిక సహాయం అందజేసి పరామర్శించడం జరిగిందన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం మూలంగానే వరద నీరు ఇండ్లలోకి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని%ా% కొన్ని అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు నిలిపివేసిందని మండిపడ్డారు.

ఇప్పటికైనా నర్సాపూర్ మున్సిపాలిటీకి రావాల్సిన 40 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మున్సిపాలిటీకి నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు పూర్తయిన నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిధులు తేలేకపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యం గౌడ్, బాల్ రెడ్డి, షేక్ హుస్సేన్, మహమ్మద్ షరీఫ్, ఆనంద్ కుమార్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలలో భక్తుల సందడి





సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వేసవి సెలవులు, ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, బ్రహ్మాచారి, ప్రతాపరెడ్డి, బత్తిని రాజు, వారుణాచారి, నర్సింలు, నరేష్, యాదగిరి తదితరులు తగిన ఏర్పాట్లు చేశారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## సృష్టి కేసులోకి ఈడీ ఎంట్రీ.. వివరాలివ్వాలంటూ హైదరాబాద్ పోలీసులకు లేఖ




సత్యమేవ జయతే - సికింద్రాబాద్ సికింద్రాబాద్ : సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎంట్రీ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో కేసు వివరాలు ఇవ్వాలంటూ హైదరాబాద్ పోలీసులకు ఈడీ అధికారులు లేఖ రాశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో డాక్టర్ నమ్రత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా ఆమె రూ. కోట్లు సంపాదించినట్లు సమాచారం.

మొత్తం 86 మంది పిల్లలను చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడినట్లు డాక్టర్ నమ్రతపై ఆరోపణలు ఉన్నాయి. సరోగసీ పేరుతో అక్రమంగా పిల్లల వ్యాపారం చేసినట్లు ఈడీ అనుమానాలు వ్యక్తం చేసింది. సుమారు రూ.40 కోట్ల మేర హవాలా రూపంలో లావాదేవీలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. కాగా, విదేశాల్లో పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఇది ఆర్డినరీ మెంబర్‌షిప్.. 100 మంది చేరితేనే రూ. 100 మెంబర్‌షిప్..



### గువ్వల చేరికపై బీజేపీ అధ్యక్షుడి మాట ఇది..

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇవాళ భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు సమక్షంలో గువ్వల బీజేపీ గూటికి చేరారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజుకు రామ్‌చందర్ రావు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గువ్వల బాలరాజుకు బీజేపీ సభ్యత్వం అందజేశారు రామ్‌చందర్ రావు.

ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఇది ఆర్డినరీ మెంబర్‌షిప్. గువ్వల బాలరాజు వెంట 100 మంది చేరితేనే ఆయనకు రూ. 100 మెంబర్‌షిప్ ఇస్తామని రామ్‌చందర్ రావు ప్రకటించారు. అంటే గువ్వల బాలరాజు వెంట ఇవాళ కనీసం ఓ వంద మంది కూడా బీజేపీలో చేరలేదని స్పష్టంగా స్వయానా రామ్‌చందర్ రావే ప్రకటించారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

# డిజిటల్ ఓటర్ లిస్ట్‌ను బయటపెట్టాలి.. ఈసీని డిమాండ్ చేసిన రాహుల్..!

సత్యమేవ జయతే - న్యూఢిల్లీ

న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై మరోసారి ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. 'ఓటు దొంగతనం అనేది ఒక వ్యక్తి, ఒక ఓటు అనే ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రం దాడి. స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటరు జాబితా అవసరం. ఎన్నికల కమిషన్‌కు తమ డిమాండ్ స్పష్టంగా ఉంది.

పారదర్శకతను చూపించాలి. డిజిటల్ ఓటర్ లిస్ట్‌ను బయటపెట్టాలి. తద్వారా ప్రజలు, రాజకీయ పార్టీలు దాన్ని స్వయంగా ఆడిట్ చేయాలి. మీరు కూడా మాతో చేరి ఈ డిమాండ్‌కు మద్దతు ఇవ్వొచ్చు. %జశీవఎష్ట్రశీతీఱ.ఱఅ/వఎఎవఎఖఱఎ% వెబ్‌సైట్‌లోకి వెళ్లండి.. లేదంటో 9650003420 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వండి' అని రాహుల్ పిలుపునిచ్చారు. ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికేనని స్పష్టం చేశారు. వీడియోలో బీజేపీ, ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డారని మరోసారి ఆరోపించారు. కర్నాటకలోని ఓ నియోజకవర్గం పరిధిలో ఓటరు విశ్లేషణకు సంబంధించి వివరాలను ఉదహరించారు. బెంగళూరు సెంట్రల్‌లోని కేవలం ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో లక్షకుపైగా ఫేక్ ఓటర్లను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ లోక్‌సభ స్థానం బీజేపీ




గెలిచేందుకు సహాయపడిందన్నారు. 70-100 సీట్లలో ఇలా జరిగితే ఎలా ఉంటుందో ఊహించుకోవాలని.. ఇది స్వేచ్ఛా ఎన్నికలను నాశనం చేస్తుందన్నారు.

తమ వద్ద ఆధారాలు ఉన్నాయని.. ఓట్ల దొంగతనంపై తాము శక్తిమేరకు పోరాడుతామన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు తమతో కలిసి రావాలని కోరారు. ఒక వ్యక్తి పోర్టల్‌లో నమోదు చేసుకునే సమయంలో 'ఓటు దొంగతనం'కు వ్యతిరేకమని పేర్కొంటూ.. అతని పేరుపై ఓ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి డిజిటల్ ఓటరు జాబితా కోసం రాహుల్ గాంధీ డిమాండ్‌కు తాను మద్దతు ఇస్తున్నానంటూ ఆ సర్టిఫికెట్‌లో ఉంటుంది. ఈ సర్టిఫికెట్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఆ పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్ సంతకాలుంటాయి.

# దేవుడి మీద నమ్మకం ఉంది.. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది..

సత్యమేవ జయతే - అమరావతి

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు అప్రజాస్వామిక, అరాచకవాదని, రౌడీ రాజకీయాలు తప్ప ప్రజల అభిమానాన్ని, ప్రజల మనసును గెలుచుకుని రాజకీయాలు చేయరని, కుట్రలు చేసి, దాడులు, దౌర్జన్యాలు చేసి, అబద్ధాలు చెప్పి, మోసాలుచేసి, వెన్నుపోట్లు పొడిచి కుర్చీని లాక్కోవాలని చూస్తారని అనడానికి మరోమారు మన కళ్లెదుటే రుజువులు కనిపిస్తున్నాయని వైఎస్ జగన్ విమర్శించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఆయన చేస్తున్న నిస్సిగ్గు, బరితెగింపు రాజకీయాలే దీనికి సాక్ష్యాలు అని అన్నారు. ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ చంద్రబాబు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగనీయకుండా, కుట్రపూరితంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు, ఆయన అడుగులకు మడుగులొత్తే కొంతమంది అధికారులు, టీడీపీ అరాచక గ్యాంగులు, ఈ గ్యాంగులకు కొమ్ముకాసే మరి కొంతమంది పోలీసులు వీరంతా ముఠాగా ఏర్పడి అక్కడి ఎన్నికను హైజాక్ చేయడానికి దుర్మార్గాలు, దారుణాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించిన జగన్.. చంద్రబాబు అమలు చేస్తున్న కుట్రపూరిత పథకాన్ని వివరించారు.

'1. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ల్లో ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి. వందలమంది వైసీపీ, నాయకులను కార్యకర్తలను బైండోవర్ చేశారు. తమ జీవితంలో ఎప్పుడూ పోలీస్‌స్టేషన్ గడపతొక్కని వారిని, ఎలాంటి కేసులు లేనివారిని కూడా బైండోవర్ చేసి, వైసీపీ తరఫున పనిచేస్తున్నవారిని, ప్రచారంచేస్తున్న వారిని పోలీసులను ఉపయోగించుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

2. ఎన్నికల్లో భయాన్ని నింపడానికి ఆగస్టు 5న పులివెందులలో ఓ వివాహానికి హాజరైన వైయస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ గ్యాంగులు దాడిచేశాయి. ఈ ఘటనలో అమరేష్‌రెడ్డి, సైదాపురం సురేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అడ్డుకోబోయిన పెళ్లివారిని, శ్రీకాంత్, నాగేశ్, తన్మోహన్ రెడ్డి తదితరులపైనా దాడికిదిగారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరఫున పనిచేస్తే ఇలానే దాడులు చేస్తామంటూ హెచ్చరికగా దీనికి పాల్పడ్డారు.

3. ఆగస్టు6న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న బీసీ యాదవ



సామాజికవర్గానికి చెందిన వైసీపీయంఎల్సి రమేష్ యాదవ్, వైసీపీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిలను హత్యచేయడమే లక్ష్యంగా నల్లగొండువారిపల్లెవద్ద వారు ప్రయాణిస్తున్న కారుపై టీడీపీ గ్యాంగులు కర్రలు,రాళ్లు, రాడ్లతో దాడిచేసి, వీరిని తీవ్రంగా గాయపరిచారు. కారును బద్దలు కొట్టారు. పెట్రోల్ పోసి ఆ కారుకు నిప్పంటించే ప్రయత్నంకూడా చేశారు. రమేష్ యాదవ్‌కు గాయాలుకాగా, తీవ్రగాయాలతో రక్తం ఓడుతున్న వేల్పుల రామలింగారెడ్డిని ఆస్పత్రిలో చేర్పించారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన పోలీసులు పూర్తిగా ప్రేక్షకపాత్ర వహించారు. వైసీపీ నాయకులెవ్వరినీ పల్లెల్లో తిరగనీయకూడదని, ఒకవేళ అలా చేస్తే ఈరకంగా దాడులు చేస్తామన్న సంకేతాలు ఇవ్వడానికే టీడీపీ గ్యాంగులతో ఈ దారుణాలకు ఒడిగట్టారు.

4. తప్పు చేసిన వారిని అరెస్టులు చేయాల్సింది పోయి, ఆగస్టు 6, మధ్యాహ్నం 3.30గంటలకు వైసీపీ నాయకులపై తప్పుడు కేసు పెట్టారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రామలింగారెడ్డిపై దాడిచేసిన వారిలో ఒక్కరిని కూడా పోలీసులు అరెస్టు చేయకపోగా, జరగని ఘటనను జరిగినట్టుగా ఒక తప్పుడు ఫిర్యాదును సృష్టించి, దాని ఆధారంగా బాధితుడైన వేల్పుల రాము సహా మరొక 50 మందిని నిందితులుగా పేర్కొంటూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసుపెట్టారు. ఈ తప్పుడు కేసును వాడుకుని, ఇప్పటికే పలు అరెస్టులు చేశారు. పోలింగ్ రోజున మరింతమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలను నిర్బంధించే కుట్రను అమలు చేస్తున్నారు.

5. వైసీపీకి చెందిన ఒక నాయకుడ్ని బెదిరించి, భయపెట్టి, ప్రలోభపెట్టి, తమవైపు లాక్కుని, అలా పార్టీ మారిన వ్యక్తి నుంచి తప్పుడు ఫిర్యాదు తీసుకుని, తప్పుడు కేసుపెట్టి, దాని ఆధారంగా వైసీపీకి చెందిన రాఘవరెడ్డి, గంగాధరరెడ్డి, వైయస్.భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకరరెడ్డిలకు నోటీసులు జారీచేశారు.

6. అధికారపార్టీతో చేతులు కలిపిన అధికారులు, వైసీపీ ఓట్లను తగ్గించేందుకు పల్లెల పోలింగ్ బూత్‌లను ఆ గ్రామాల్లో కాకుండా పక్క గ్రామాలకు మార్చారు. ఓటు వేయాలంటే రెండు గ్రామాల ప్రజలు 2 కి.మీ, మరో రెండు గ్రామాల ప్రజలు 4 కి.మీ దూరం వెళ్లాల్సి ఉంటుంది. పులివెందుల జడ్పీటీసీలో 10,601 ఓట్లు ఉంటే అందులో దాదాపు4వేల మంది ఓటర్లను, పక్కా వైసీపీకి చెందిన గ్రామాలకు చెందినవారిని ఈ రకంగా ఇబ్బందిపెట్టి, వీళ్లు ఓటేయడానికి వెళ్లే క్రమంలో వారిని వెళ్లనివ్వకుండా బెదిరించడం, భయపెట్టడ్డం, భౌతిక దాడులకు దిగడం, ఓటు వేయనీయకుండా అడ్డుకుని, తద్వారా ఓటింగ్‌ను తగ్గించడం, బూత్‌లను ఆక్రమించుకుని రిగ్గింగ్‌కు పాల్పడ్డం, చంద్రబాబు ఈ మాదిరి కుట్ర చేస్తున్నారు.

# దంచికొడుతున్న వర్షం.. నగరంలో పలు ప్రాంతాలు జలమయం



హైదరాబాద్: నగరంలో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. బోడుప్పల్, మేడిపల్లి, ఉప్పల్, రామాంతపూర్, పీర్జాదిగూడ, కుత్బుల్లాపూర్, బహదూర్‌పురాలో వరుణుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. అలాగే నగరంలో ఇవాళ సాయంత్రం 6 గంటల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ అధికారులు సూచిస్తున్నారు. అయితే ఇప్పటికే.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ అయిన సంగతి తెలిసిందే.

అలాగే రానున్న 3 గంటల్లో నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు అధికార యంత్రాంగం అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో అమీర్‌పేట్, మైత్రివనం వద్ద వాటర్ లాగింగ్ పాయింట్స్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయకూడదని అధికారులు చెబుతున్నారు. కాగా, అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రంలోని 8 జిల్లాలకు ఆరెంజ్, 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, నిర్మల్, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం సూచిస్తోంది..

సత్యమేవ జయతే



# గద్వాల కాంగ్రెస్‌కు బండ్ల గుదిబండేనా?


**గద్వాల కాంగ్రెస్‌కు బండ్ల గుదిబండేనా?**

**- హస్తం నాయకులు, శ్రేణుల్లో బలమైన భావన**

**- మళ్లీ సరితకే అవకాశం ఇవ్వాలని వారి డిమాండ్**

**- ఫిరాయింపు ఎమ్మెల్యేపై అంతటా అసమ్మతిజ్వాల**

**- కృష్ణమోహన్‌రెడ్డికి ముందు నుయ్యి వెనుక గొయ్యి!**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఫిరాయింపు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గుదిబండగా మారారా? సీఎం రేవంత్‌రెడ్డికి తప్ప కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల్లో ఇదే అభిప్రాయం వ్యక్తమవుతుందా? బండ్లపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన సరితకే మళ్లీ హస్తం టికెట్ ఇవ్వాలని వారంతా డిమాండ్ చేస్తున్నారా? బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై పార్టీలో ఉన్న అసంతృప్తిని చల్లార్చే ధైర్యం అధిష్ఠానం చేయబోదా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా మారిందని రాజకీయ విశ్లేషకులే అభిప్రాయపడుతున్నారు. అధికార హవా, పైరవీల రాజ్యం కోసం పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సుప్రీం ఆదేశంతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరిదీ ఇదే పరిస్థితిలా మారింది. గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఉప ఎన్నిక అంటూ వస్తే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని బండకేసి కొట్టుడేనని కాంగ్రెస్ శ్రేణులే బహిరంగంగా తెగేసి చెప్తున్నాయి.

ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి సహా ఎవరు చెప్పినా తమ నిర్ణయం లో రవంత కూడా మార్పు ఉం డదని ఆ పార్టీ వర్గాలు ఇప్పటి నుంచే తేల్చి చెప్తున్నాయి. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి ఇప్పటి దాకా గద్వాల నియోజకవర్గంలో పలుమార్లు అసలు, వలస కాంగ్రెస్ నేతల మధ్య పలుమార్లు రసాభాస చోటు చేసుకోవడం గమనార్హం. గాంధీభవన్ కూడా అందుకు సాక్ష్యంగా నిలిచింది. కండువా మార్చిన రోజే తన రాజకీయ జీవితం కతమైపోయినట్టేనని ఇతరుల కన్నా ముందే ఆయనే అంచనా వేసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులే ఎద్దేవా చేస్తున్నాయి. అందులో భాగంగానే 'నేనింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నాను. నా ఇంట్లో.. ఆఫీసులో కేసీఆర్ ఫొటోనే ఉన్నది' అన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలనే వారు గుర్తుచేస్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రజాబలం, తమ అధినేత కేసీఆర్‌పై నియోజకవర్గంలో ఉన్న ఆదరణను మరోసారి సొమ్ముచేసుకోవాలనే కుట్రలో భాగంగానే బండ్ల సరికొత్త డ్రామాలకు తెరలేపారని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. కేసీఆర్ టికెట్ ఇచ్చి ఆదరిస్తే కృష్ణమోహన్‌రెడ్డి మోసం చేసి కాంగ్రెస్‌లో చేరారని, సమయం కోసం ఎదురు చూస్తున్నామని గులాబీ శ్రేణులు హెచ్చరిస్తున్నాయి. నిజానికి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన నిర్ణయానికి వచ్చారని తెలిపోయింది.

- అసలు కాంగ్రెస్‌పై బండ్ల అణచివేత ధోరణి

కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి.. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత, ఇతర అసలు కాంగ్రెస్ నేతలపై అణచితేవ ధోరణిని ప్రదర్శిస్తూ వచ్చారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా సరిత పోటీచేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచిన కృష్ణమోహన్‌రెడ్డి.. కొన్నాళ్లకే సీఎం రేవంత్‌రెడ్డి మాటతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆనాటి నుంచే ఆధిపత్యాన్ని చెలాయించడం మొదలుపెట్టారు. అధికార యంత్రాంగాన్ని తన చెప్పు చేతల్లో ఉంచుకోవడమే కాకుండా తన ప్రత్యర్థి సరిత కానీ, ఆమె వర్గీయులు ఎవరైనా.. ఎటువంటి పనుల కోసం వచ్చినా చేయొద్దని హుకుం జారీచేశారు. అంతటితో ఆగకుండా అసలు ఆమె నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జి పదవిని తొలగించాలని పార్టీపై ఒత్తిడి తేవడం మొదలుపెట్టారు. ఆ ఒత్తిడి కాస్తా అణిచివేతకు దారితీసిందని, ఆ చర్యల నుంచే తాడోపేడో తేల్చుకుందామని నియోజకవర్గంలోని అసలు కాంగ్రెస్ శ్రేణులు గాంధీభవన్‌ను ముట్టడించిన ఉదంతాలు ఉన్నాయి.

ఇరువర్గాల మధ్య పచ్చగడ్డి వేయకున్నా సరే భగ్గుమనేలా పరిస్థితులు మారాయి. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే తమ అస్తిత్వాన్నే లేకుండా చేయాలని బాహాటంగానే కుట్రలు చేస్తున్నప్పుడు తామెందుకు కృష్ణమోహన్‌రెడ్డి చర్యలను ఉపేక్షించాలని సరిత, ఆమె వర్గీయులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇతర నియోజకవర్గాల కన్నా గద్వాలలో పార్టీ కార్యక్రమాలను ఎవరికి వారుగా నిర్వహిస్తున్నారు. గాంధీభవన్ సహా పార్టీ అధిష్ఠానం నుంచి నియోజకవర్గానికి వచ్చే పరిశీలకులు వేర్వేరుగా నిర్వహించే సమావేశాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయంటేనే గద్వాల పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో తెలిసిపోతుంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు బీఫాం ఇవ్వకంటే గద్వాల టు గాంధీభవన్ పాదయాత్ర చేస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత హెచ్చరికలు జారీచేశారు. ఈ తరుణంలో సుప్రీంకోర్టు ఆదేశం సరిత వర్గానికి పదునైన ఆయుధాన్ని ఇచ్చినట్టు అయిందని కాంగ్రెస్ శ్రేణుల్లో జోరుగా చర్చ సాగుతున్నది.

- సరితకు టికెట్ ఇవ్వకుంటే కాంగ్రెస్ ఖతమే!

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడితే ఉప ఎన్నికలు ఖాయమనే వాతావరణం నెలకొన్నది. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన సరితకే మళ్లీ టికెట్ ఇవ్వాలని, ఆమె వర్గీయులు ఇప్పటి నుంచే ఒత్తిడి చేస్తున్నారు. ఈ మేరకు ఆమె కూడా తన ప్రయత్నాలను ముమ్మరం చేశారని చెప్తున్నారు. కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి ఇప్పటి దాకా జరిగిన పరిణామాలన్నింటినీ కృష్ణమోహన్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. ఇటువంటి వాతావరణాన్ని అంచనా వేయకుండా సీఎం మాటలు వినో, మరెవరి మాటలు వినో టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో శాశ్వత సమాధి ఖాయమని గాంధీభవన్ వర్గాలు గుసగుసలాడుతుండటం గమనార్హం.

## ఆ రెండ్రోజులు అస్సలు బయటకు రాకండి..




హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. అయితే రాబోయే రెండుమూడు రోజుల్లో ఈ వర్షాలు మరింత తీవ్ర రూపం దాల్చుతాయని తాజాగా వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఏపీ సముద్ర తీరానికి సమీపంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆగస్టు 13 నాటికి అల్పపీడనం ఏర్పడనుందని.. దాని ప్రభావంతోనే రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఏపీలోని సముద్ర తీరానికి సమీపంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆగస్టు 13 నాటికి అల్పపీడనం ఏర్పడనుందని ఐఎండీ ప్రకటించింది. ఈ అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే విషయంపై తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ స్పందిస్తూ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం రాసుకొచ్చారు.

ముఖ్యంగా వర్షం పడితే హైదరాబాద్ నగరంలో భారీగా ట్రాఫిక్ ఏర్పడుతుంది కాబట్టి, ఆగస్టు 13, 14 తేదీల్లో హైదరాబాద్ నగరంలోని పలు కంపెనీల ఉద్యోగులు పనివేళ్లతో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆదే విధంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండే ఏరియాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు. ఇక వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. ఆగస్టు 13వ తేదీన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, ములుగు జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదే సమయంలో హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక ఆగస్టు 14న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల హాజరుపై విద్యాశాఖ స్పెషల్ ఫోకస్..



ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల హాజరుపై విద్యాశాఖ స్పెషల్ ఫోకస్..

రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విద్యార్థుల హాజరు అతి తక్కువగా ఉన్న జిల్లాల వివరాలను సేకరిస్తుంది. గతేడాది నుంచి విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు విధానం (ఎఫ్ఆర్ఎస్) అమలు చేస్తున్న సంగతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విద్యార్థుల హాజరు అతి తక్కువగా ఉన్న జిల్లాల వివరాలను సేకరిస్తుంది. గతేడాది నుంచి విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు విధానం (ఎఫ్ఆర్ఎస్) అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తక్కువ హాజరు నమోదవుతున్న పాఠశాలల గురించి విద్యాశాఖ ఆరా తీస్తోంది. రాష్ట్రంలో మొత్తం 634 మండలాల్లో దాదాపు 1,817 వరకు క్లస్టర్లు (కాంప్లెక్స్ స్కూళ్లు) ఉన్నాయి.టిల్లో ప్రతి జిల్లాలో జులై నెలలో సగటున అతి తక్కువ హాజరు ఉన్న 5 క్లస్టర్ల జాబితాను వెలికి తీశారు. వీటి వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లకు పాఠశాల విద్యాశాఖ పంపింది. ఈ ఐదింటిలో సగటున 25 నుంచి 55 శాతం మాత్రమే విద్యార్థుల హాజరు నమోదై ఉంది. దీంతో ఆయా జిల్లాలకు చెందిన కలెక్టర్లు దృష్టి సారిస్తే చాలా వరకు విద్యార్థుల హాజరు మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ఆగస్టు 11ప నీట్ యూజీ కౌన్సెలింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు

దేశంలోని పలు వైద్య కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల కన్వీనర్ కోటా సీట్ల ప్రవేశాల కౌన్సెలింగ్ గడువు ఆగస్టు 9వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడత కౌన్సెలింగ్ ఐచ్ఛికాల ప్రక్రియ 9వ తేదీ రాత్రి 11.59 గంటలతో ముగిసింది. ఇక సోమవారం (ఆగస్టు 11) మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇందులో సీట్లు పొందిన విద్యార్థులు కేటాయించిన కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

## బీజేపీలో చేరిన గువ్వల.. బీఆర్ఎస్‌పై సంచలన వాఖ్యలు

హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. గువ్వలకు రామచంద్రరావు కాషాయపు కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.దశాబ్దాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నాయని గువ్వల బాలరాజు ఆరోపించారు. దోపిడీని అరికట్టడానికి బీజేపీ పోరాటాలు చేస్తోందని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. మోదీ దేశానికి ఒక ఆర్కిటెక్చర్‌ను అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఒక ఇంపోర్ట్ లీడర్షిప్ కలిగిన పార్టీ అని చెప్పుకొచ్చారు.

బీఆర్ఎస్‌లో దళిత వర్గాలకు చోటులేదు..

తాను అవకాశవాది కాదని.. అవకాశాలను వెతుక్కుంటూ వచ్చిన వాడిని అని గువ్వల ధీమా వ్యక్తం చేశారు. నాడు బీఆర్ఎస్‌లో చేరమని తనని ఎవరు అడగలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో దళిత వర్గాలకు చోటులేదని విమర్శించారు. రాజకీయంగా తనకు అచ్చంపేట జన్మనిచ్చిందని, కానీ అక్కడి ప్రజలకు చెప్పకుండా రాజీనామా చేసినందుకు క్షమించాలని కోరారు. రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ నుంచి కూడా పిలుపు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పొలిటికల్ మాస్టర్ "కీ" బీజేపీ అని అందుకే బీజేపీలో చేరడం జరిగిందని గువ్వల స్పష్టం చేశారు. బీజేపీ కుటుంబంలో ఒక సామాన్య కార్యకర్తగా జీవితం ప్రారంభిస్తానని తెలిపారు. నిబద్ధతతో కూడిన కార్యకర్తగా బీఆర్ఎస్‌లో పనిచేసనని.. కానీ బీఆర్ఎస్‌లో క్రెడిబిలిటీ లేని రాజకీయాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ సమాజం కేసీఆర్‌కు భిక్ష ఇచ్చిందని.. కానీ కేసీఆర్ ఎవరికి భిక్ష ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలు ఓట్లేస్తేనే ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలుస్తారని ఎవరి భిక్ష వల్ల గెలవరని గువ్వల ఉద్ఘాటించారు.

నా ఓటమికి వారే కారణం..

గత ఎన్నికల్లో తన ఓటమి కోసం బీఆర్ఎస్ పెద్దలు ప్రయత్నం చేశారని గువ్వల బాలరాజు మండిపడ్డారు. బీజేపీలో చేరుతానంటే తనపై, తన సతీమణిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారం కావాలనీ చూస్తోంది, కాంగ్రెస్ మళ్ళీ రెన్యువల్ కావాలని చూస్తోందని చెప్పుకొచ్చారు. ఏది కావాలన్న ఎన్నికలు రావాలి.. ఏదైనా ఎన్నికల్లో తేల్చుకుందామని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని అచ్చంపేట నుంచే మొదలుపెడతామని గువ్వల ధీమా వ్యక్తం చేశారు..

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సత్యమేవ జయతే హత్నూరహత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000. సంవత్సరానికి చెందిన బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు నవాబ్ రెడ్డి,నర్సింలు, విఠల్, శివ నందం .రాములు, శ్రీనివాస్, అటెండర్ అఫ్సల్ లను శాలువాలతో సన్మానించి మెమోంటో తో ఘనంగా సత్కరించారు.25సంవత్సరాల క్రితం వారి పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఉపాధ్యాయులతో సంతోషంగా గడిపారు.చాలా రోజుల తర్వాత అందరు ఒకేచోట కలుసుకుని ఒకరికి ఒకరు వారు వారి యోగక్షేమాలు తెలుసుకొని రోజంతా సరదాగా గడిపారు. అనంతరం తమ తమ గురువులతో పాటు కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో .

గౌస్ పాషా. జగదీష్.

మాణిక్ శర్మ,,వినయ్ అజిత్ మైపాల్ రామకృష్ణ. నవీన్ మహమ్మద్ ఖాన్ నసీర్ పాషా, యాసిన్ ఖాన్. శ్రీధర్ గౌడ్ యాదగిరి కృష్ణ గౌడ్. నాగేందర్. రఘు. ప్రవీణ్. శేఖర్ భద్రప్ప ఆంజనేయులు శంకర్ బ్రహ్మం. నయీమ్. సత్యనారాయణ.విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షం పడిందంటే చిత్తడే చిత్తడి. పట్టించుకోని పాలక వర్గం.వికారాబాద్ లో రైతులకు షెడ్లు ఏర్పాటు చేయాలి...





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..ఆదివారం వికారాబాద్ సంత కావడం తొ ప్రజలు భారీ ఎత్తున రైతు బజార్ వస్తారు. వికారాబాద్ లో వర్షం రావడం తొ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురు కుంటున్నారు. కాలు పెడితే బురద లో ప్రజలు రైతులు నానా అవస్థలుపడుతున్నారు. వికారాబాద్ రైతు బజార్ ను కలెక్టర్ తనిఖీ చేసి సమస్యలు పరిష్కారం చేయాలి. అన్ని ప్రజలు రైతులు కోరుతున్నారు.

## వృద్ధ మహిళ అదృశ్యం.



సత్యమేవ జయతే హత్నూర: హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ మహిళ అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తురకల ఖానాపూర్ గ్రామానికి చెందిన అందోల్ ఎల్లమ్మ (67) శుక్రవారం మధ్యాహ్నం ఆరోగ్యం బాగోలేక సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి ఇంట్లో నుండి వెళ్ళింది.సాయంత్రం అయినా ఇటికి తిరిగి రాకపోవటంతో కుటుంబ సభ్యులు ఆమె గురించి సంగారెడ్డి ఆసుపత్రి చుట్టుపక్కల, బంధువుల ఇంటికి వెళ్లిందా అని వెతికిన ఫలితం లేకపోయింది.దాంతో హత్నూర పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించి అదృశ్యమైన వృద్ధురాలి కుటుంబీకులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



సత్యమేవ జయతేకొండాపూర్ మండల కేంద్రంలో శ్రీ మాధవనేని రఘునంద్ రావు మెదక్ పార్లమెంట్ సభ్యులు లను అమ్రాది నిర్మల ఎల్లయ్య తాజా మాజీ 12వ వార్డు సభ్యుల అభ్యర్థన మేరకు 12వ వార్డులో సోలార్ సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ %ఎ% రఘునందన్ రావు పార్లమెంట్ సభ్యుల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేత చేయిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో డి సాయి కుమార్, డి గోవర్ధన్, జె బుచ్చయ్య, డి ఆశయ, డి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!



విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.

దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఖ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.

**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

# వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు

# రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.

ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.

లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.

అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టుకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!



ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ొా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.

**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.

ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**


రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.


**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్దాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.


## చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?



పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

## నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**




హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

# ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!







ప్రయాణాలు చేయడం ఇష్టంలేని వారు అంతకుముందే ఈ అరుదైన ఆఫ్‌బీట్ డెస్టినేషన్లకు వెళ్లడానికి ట్రై చేయండి. ఇవి పశ్చిమ కనుమల్లో ఉండే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు.

అమెజాన్‌లో తక్కువ ధరకే స్మూత్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి. అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పొన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.


**పొల్లాచ్చి, తమిళనాడు..**

తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**

కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు..




గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది. పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.


**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు, అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ా% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం.దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణ నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.


**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. న్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి.


## హంపీకి వెళ్లినప్పుడు ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని మర్చిపోవద్దు..!

హంపీకి సమీపంలో ఉండే దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం గురించి తెలుసా..? బహుశా మనలో చాలా మందికి ఈ అరుదైన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గురించి తెలియకపోవచ్చు. దాని విశేషాలేంటో ఇక్కడ చదవండి.%హంపీ అంటే వెంటనే గుర్తొచ్చేది శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి పురాతన ఆలయాలు, రాతి కట్టడాలే. దీంతో అది ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది పర్యాటకులు ఈ హంపీని సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే, అక్కడికి వెళ్లేవారిలో కొంత మంది మాత్రమే సమీపంలోని దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. ఆ అభయారణ్యం గురించి చాలా మందికి తెలియకపోవడంతో కేవలం హంపీలోని చారిత్రక కట్టడాలను చూసి తిరిగొచ్చేస్తారు. ఒకవేళ మీరూ ఎప్పుడైనా హంపీకి వెళ్లాలనుకుంటే మీ ప్రయాణ జాబితాలో ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని చూసి రావడం మర్చిపోవద్దు.











**కొంత మందికే అది తెలుసు..**

కర్నాటకలోని బళ్లారి జిల్లాలో ఉన్న దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం ఆసియాలోనే మొట్టమొదటి ఎలుగుబంట్ల అభయారణ్యం. అక్కడున్న రాతి కొండల్లో ఎలుగుబంట్లతో పాటు మరిన్ని వన్యప్రాణులు సైతం ఆవాసం పొందుతుంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణా కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన హంపీ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో అక్కడికి వచ్చేవారిలో కొంత మంది ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. మరికొంత మందికి అలాంటి ఒక ప్రత్యేకమైన వన్యప్రాణి అభయారణ్యం అక్కడ ఉందనే విషయం తెలియక కేవలం హంపీని మాత్రమే సందర్శించి తిరిగి వెళిపోతుంటారు.

**?అభయారణ్యం ఎలా ఉంటుందంటే..**

%ఈ అభయారణ్యం మొత్తం బండరాళ్లు, రాతి గుహలు, ఉద్గారాల్లో ఉంటుంది. దీంతో అక్కడ పెద్దగా వృక్షసంపద కనిపించదు. అయితే ఇక్కడ ఎలుగుబంట్లు, చిరుతపులులు, హైనాలు, నక్కలు, పాంగోలిన్లు వంటి వివిధ రకాల వన్యప్రాణులతో పాటు కొన్ని జాతుల పక్షులూ ఆవాసం పొందుతున్నాయి. మరోవైపు ఈ అభయారణ్యం ఏడాది పొడవునా తెరిచి ఉన్నా అక్టోబర్ నుండి మే వరకు మాత్రమే సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది.

ఆ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు ఆయా వన్యప్రాణులను సైతం తేలిగ్గా చూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సందర్శకులు ఆ అభయారణ్యానికి వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

**నియమ నిబంధనలు ఇవే..**

సందర్శకులు అభయారణ్యం లోపల ఎలాంటి తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లరాదు.

అభయారణ్యం లోపల పెద్ద శబ్దాలు చేయడం, హారన్లు మొగించడం, పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ఏర్పాటు చేయడం వంటివి నిషేధం.

సందర్శకులు జంతువులకు ఆహారం అందివ్వడం, వాటిని రెచ్చగొట్టడం లేదా రాళ్లు విసరడం వంటివి చేయరాదు.

అభయారణ్యం లోపల పర్యాటకులు ధూమపానం, మద్యం పానం చేయడం కూడా పూర్తిగా నిషేధం.

సందర్శకులు వారి నిర్దేశిత ప్రాంతాల్లోనే ఉండాలి. అభయారణ్యం లోపల ఎల్లవేళలా గైడ్‌ల సూచనలు తప్పక పాటించాలి.


అభయారణ్యం లోపల ఫోటోగ్రఫీ అనుమతిస్తున్నా.. ఫ్లాష్ ఉపయోగించడం మంచిది కాదు. ఫ్లాష్ లేకుండా, జంతువులకు ఇబ్బంది కలిగించకుండా ఎన్ని ఫోటోలైనా తీసుకోవచ్చు.

**అక్కడికి ఎలా చేరుకోవాలి?**

రోడ్డు మార్గంలో ఈ అభయారణ్యానికి చేరుకోవాలంటే మొదట హంపీకి వెళ్లాలి. అక్కడి నుండి 15 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. మరోవైపు హంపీ, హొస్పేట్, బళ్లారి, హుబ్లీ వంటి నగరాల నుండి ట్యాక్సీ లేదా ప్రైవేట్ వాహనాల్లో వెళ్లొచ్చు. ఒకవేళ మీరు రైలులో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీప రైల్వే స్టేషన్. అక్కడి నుండి 20 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. విమానంలో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీపంలో ఉండే జిందాల్ విజయనగర్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుండి ట్యాక్సీలో వెళ్లొచ్చు. ఒకవేళ హైదరాబాద్ నుండి మీరు సొంత వాహనంలో వెళ్లాలనుకుంటే మహబూబ్‌నగర్, రాయిచూర్, సింధనూర్ మీదుగా హంపీకి వెళ్లొచ్చు. అది సుమారు 400 కి.మీ దూరం ఉంటుంది.

# ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!







ప్రయాణాలు చేయడం ఇష్టంలేని వారు అంతకుముందే ఈ అరుదైన ఆఫ్‌బీట్ డెస్టినేషన్లకు వెళ్లడానికి ట్రై చేయండి. ఇవి పశ్చిమ కనుమల్లో ఉండే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు.

అమెజాన్‌లో తక్కువ ధరకే స్మూత్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి. అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పోన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**


తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**

కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న

# చందంపేట గుహలు..



గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది. పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.


**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు, అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ా% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం.దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.


**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్–నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. ్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి.


## హంపీకి వెళ్లినప్పుడు ఈ ఎలుగుబంట్ల


# అభయారణ్యాన్ని మర్చిపోవద్దు..!

హంపీకి సమీపంలో ఉండే దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం గురించి తెలుసా..? బహుశా మనలో చాలా మందికి ఈ అరుదైన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గురించి తెలియకపోవచ్చు. దాని విశేషాలేంటో ఇక్కడ చదవండి.%హంపీ అంటే వెంటనే గుర్తొచ్చేది శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి పురాతన ఆలయాలు, రాతి కట్టడాలే. దీంతో అది ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది పర్యాటకులు ఈ హంపీని సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే, అక్కడికి వెళ్లేవారిలో కొంత మంది మాత్రమే సమీపంలోని దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. ఆ అభయారణ్యం గురించి చాలా మందికి తెలియకపోవడంతో కేవలం హంపీలోని చారిత్రక కట్టడాలను చూసి తిరిగొచ్చేస్తారు. ఒకవేళ మీరూ ఎప్పుడైనా హంపీకి వెళ్లాలనుకుంటే మీ ప్రయాణ జాబితాలో ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని చూసి రావడం మర్చిపోవద్దు.











**కొంత మందికే అది తెలుసు..**

కర్నాటకలోని బళ్లారి జిల్లాలో ఉన్న దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం ఆసియాలోనే మొట్టమొదటి ఎలుగుబంట్ల అభయారణ్యం. అక్కడున్న రాతి కొండల్లో ఎలుగుబంట్లతో పాటు మరిన్ని వన్యప్రాణులు సైతం ఆవాసం పొందుతుంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణా కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన హంపీ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో అక్కడికి వచ్చేవారిలో కొంత మంది ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. మరికొంత మందికి అలాంటి ఒక ప్రత్యేకమైన వన్యప్రాణి అభయారణ్యం అక్కడ ఉందనే విషయం తెలియక కేవలం హంపీని మాత్రమే సందర్శించి తిరిగి వెళిపోతుంటారు.

**?అభయారణ్యం ఎలా ఉంటుందంటే..**

%ఈ అభయారణ్యం మొత్తం బండరాళ్లు, రాతి గుహలు, ఉద్గారాల్లో ఉంటుంది. దీంతో అక్కడ పెద్దగా వృక్షసంపద కనిపించదు. అయితే ఇక్కడ ఎలుగుబంట్లు, చిరుతపులులు, హైనాలు, నక్కలు, పాంగోలిన్లు వంటి వివిధ రకాల వన్యప్రాణులతో పాటు కొన్ని జాతుల పక్షులూ ఆవాసం పొందుతున్నాయి. మరోవైపు ఈ అభయారణ్యం ఏడాది పొడవునా తెరిచి ఉన్నా అక్టోబర్ నుండి మే వరకు మాత్రమే సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది.

ఆ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు ఆయా వన్యప్రాణులను సైతం తేలిగ్గా చూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సందర్శకులు ఆ అభయారణ్యానికి వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

**నియమ నిబంధనలు ఇవే..**

సందర్శకులు అభయారణ్యం లోపల ఎలాంటి తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లరాదు.

అభయారణ్యం లోపల పెద్ద శబ్దాలు చేయడం, హారన్లు మోగించడం, పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ఏర్పాటు చేయడం వంటివి నిషేధం.

సందర్శకులు జంతువులకు ఆహారం అందివ్వడం, వాటిని రెచ్చగొట్టడం లేదా రాళ్లు విసరడం వంటివి చేయరాదు.

అభయారణ్యం లోపల పర్యాటకులు ధూమపానం, మద్యం పానం చేయడం కూడా పూర్తిగా నిషేధం.

సందర్శకులు వారి నిర్దేశిత ప్రాంతాల్లోనే ఉండాలి. అభయారణ్యం లోపల ఎల్లవేళలా గైడ్‌ల సూచనలు తప్పక పాటించాలి.

అభయారణ్యం లోపల ఫోటోగ్రఫీ అనుమతిస్తున్నా.. ఫ్లాష్ ఉపయోగించడం మంచిది కాదు. ఫ్లాష్ లేకుండా, జంతువులకు ఇబ్బంది కలిగించకుండా ఎన్ని ఫోటోలైనా తీసుకోవచ్చు.

**అక్కడికి ఎలా చేరుకోవాలి?**

రోడ్డు మార్గంలో ఈ అభయారణ్యానికి చేరుకోవాలంటే మొదట హంపీకి వెళ్లాలి. అక్కడి నుండి 15 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. మరోవైపు హంపీ, హొస్పేట్, బళ్లారి, హుబ్లీ వంటి నగరాల నుండి ట్యాక్సీ లేదా ప్రైవేట్ వాహనాల్లో వెళ్లొచ్చు. ఒకవేళ మీరు రైలులో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీప రైల్వే స్టేషన్. అక్కడి నుండి 20 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. విమానంలో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీపంలో ఉండే జిందాల్ విజయనగర్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుండి ట్యాక్సీలో వెళ్లొచ్చు. ఒకవేళ హైదరాబాద్ నుండి మీరు సొంత వాహనంలో వెళ్లాలనుకుంటే మహబూబ్‌నగర్, రాయిచూర్, సింధనూర్ మీదుగా హంపీకి వెళ్లొచ్చు. అది సుమారు 400 కి.మీ దూరం ఉంటుంది.